నత్తనడక..

గిలకలదిండి హార్బర్ అభివృద్ధి పనుల్లో అలసత్వం

- రూ.348 కోట్ల అంచనాలతో 2021లో పనులు ప్రారంభం
- మూడేళ్లయినా అసంపూర్తిగానే నిర్మాణాలు
- నిధుల మంజూరులో వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం
- ఇబ్బందులు పడుతున్న మత్స్యకారులు, బోటు యజమానులు
- కూటమి ప్రభుత్వంపైనే అందరి ఆశలు



గిలకలదిండి హార్బర్‌లో నిలిచిపోయిన నిర్మాణాలు

మచిలీపట్నంలోని గిలకలదిండి హార్బర్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. రూ.348 కోట్ల అంచనాలతో 2021లో ఆర్భాటంగా ప్రారంభించిన పనులు మూడేళ్లు పూర్తయినా అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. నిధుల విడుదలలో గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యమే ఇందుకు కారణమనే విమర్శలు వినిపిస్తున్నాయి. మత్స్యకారులు, బోటు యజమానులు సముద్రంలో రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతున్నారు.

ఆంధ్రజ్యోతి- మచిలీపట్నం : గిలకలదిండి హార్బర్ నుంచి 90 సోనా బోట్లు, 718 మోటారైజ్డ్ బోట్లు సముద్రంలో చేపల వేటను కొనసాగిస్తున్నాయి. ఏడాదికి 1.50 లక్షల టన్నుల చేపలు, రొయ్యలను ఈ హార్బర్ ద్వారా దేశంలోని వివిధ రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. ఈ హార్బర్‌కు తూర్పు దిశగా ప్రధాన కాలువ ప్రవహిస్తూ ఉంటుంది. సముద్రపు అలలు ఉత్తర దిశగా ఎగసిపడుతూ ఉండటంతో సముద్ర ముఖద్వారం నిత్యం ఇసుకతో పూడుకుపోతుంది. ముఖద్వారం వద్ద నుంచి బోట్ల రాకపోకల కోసం సముద్రపు పోటు సమయం వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి. సముద్ర ముఖ ద్వారం వద్ద ఒక్కో ప్రాంతంలో రెండు అడుగుల లోతు మాత్రమే ఉండటంతో బోట్లు ఇసుకమేట వేసిన ప్రాంతంలో చిక్కుకుపోతున్నాయి. ఈ నేపథ్యంలో మత్స్యకారులు, బోటు మిగతా 6లో..

అసంపూర్తిగా బ్రేక్ వాటర్ల నిర్మాణం

గిలకలదిండి హార్బర్ అభివృద్ధిలో భాగంగా సముద్రానికి దక్షిణం వైపున 1,249 మీటర్లు, ఉత్తరం వైపున 1,150 మీటర్ల మేర బ్రేక్ వాటర్ నిర్మాణం చేయాలని నిర్ణయించారు. ఈ బ్రేక్ వాటర్ల నిర్మాణ పనులను మధ్యలోనే అసంపూర్తిగా నిలిపివేశారు. ఈ బ్రేక్ వాటర్ల నిర్మాణ పనులను పూర్తి స్థాయిలో చేస్తేనే రెండింటి మధ్యలోకి అలల తాకిడికి ఇసుక కొట్టుకురాకుండా అడ్డుకుని ముఖద్వారం పూడుకుపోకుండా ఉంటుంది. పూర్తిస్థాయిలో ఈ బ్రేక్ వాటర్‌ల నిర్మాణం జరిగితే 50 సంవత్సరాల వరకు గిలకలదిండి హార్బర్ వద్ద సముద్ర ముఖద్వారం పూడుకు పోకుండా అంచనాలు తయారు చేశారు. పనులు ప్రారంభించినా సక్రమంగా సాగకుండా అనేక అడ్డంకులు ఎదురవుతూనే ఉన్నాయి. సుమారు మూడు సంవత్సరాలుగా ఈ హార్బర్ పనులు మందకొడిగానే సాగుతున్నాయి. ఏడెనిమిది నెలల కిందట గిలకలదిండి హార్బర్ వద్ద పనిచేసే డ్రెడ్జర్‌ను బందరు పోర్టు పనులు చేసేందుకు తరలించుకుపోయారు. దీంతో ఇక్కడ డ్రెడ్జింగ్ పనులు పూర్తిగా నిలిచిపోయాయి.



సృజనకు జీవం

- రాజసం, దర్పం, సౌందర్యం కొండపల్లి కళారూపాల సొంతం
- హస్తకళా రంగంలో అందెవేసిన చేయి ఈ కళాకారులది
- ఆటుపోట్లతో సాగుతున్న బొమ్మల పరిశ్రమ
- అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు
- మార్కెటింగ్ అవకాశాలపై దృష్టి

8లో

కదలరు.. వదలరు

ఇంకా కానూరులోనే ఐసీడీఎస్ రెండు జిల్లాల కార్యాలయాలు

మచిలీపట్నం వెళ్లడానికి ఇష్టపడని కృష్ణాజిల్లా అధికారులు

కార్యాలయం వెతుకులాటలో ఎన్టీఆర్ జిల్లా అధికారులు



(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : ప్రభుత్వ శాఖల జిల్లా ప్రధాన కార్యాలయాలన్నీ సాధారణంగా జిల్లా కేంద్రాల్లోనే ఉంటాయి. కానీ, ఎన్టీఆర్, కృష్ణాజిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యాలయాలు మాత్రం జిల్లా కేంద్రాల్లో ఉండవు. జిల్లా కేంద్రానికి రావాలని ఉన్నతాధికారులు ఆదేశించినా ఆ శాఖాధికారులు పట్టించుకోరు. రెండు జిల్లాల కార్యాలయాలను ఆయా జిల్లా కేంద్రాలకు మార్చాలని సాక్షాత్తూ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చినా నోరుమెదపరు.

కానూరు నుంచి కదలరు

ఉమ్మడి కృష్ణాజిల్లాగా ఉన్నప్పుడు ఐసీడీఎస్ కార్యాలయం ముందుగా బెంజిసర్కిల్ వద్ద ఉన్న వాసవ్య మహిళా మండలికి చెంతనే ఉన్న భవనంలో ఉండేది. తర్వాత పెనమలూరు మండలం కానూరులో గోడౌన్‌తో పాటు కార్యాలయం ఉండేలా సొంత భవనాన్ని నిర్మించారు. దీంతో బెంజిసర్కిల్ వద్ద ఉన్న కార్యాలయం కానూరులోని భవనంలోకి మారింది. కాగా, వైసీపీ ప్రభుత్వం హయాంలో జిల్లాల విభజన జరిగింది. కానూరు కృష్ణాజిల్లా పరిధిలోకి వెళ్లింది. దీంతో కానూరులో ఉన్న కార్యాలయంలోనే ఐసీడీఎస్ శాఖ విభజన జరిగింది. రెండు జిల్లా కార్యాలయాలకు వేర్వేరుగా ప్రాజెక్టు డైరెక్టర్లు ఉన్నారు. రెండు జిల్లాల కార్యాలయాలు వేర్వేరు బోర్డులతో ఒకే కార్యాలయంలో నడుస్తున్నాయి. ఐసీడీఎస్ ద్వారా అందే పథకాల్లో ఏమైనా సమస్యలు వచ్చినప్పుడు ప్రజలు అటు కృష్ణాజిల్లా నుంచి, ఇటు ఎన్టీఆర్ జిల్లా నుంచి కానూరుకు వెళ్లాల్సి వస్తోంది. దీనివల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని చాలా మంది చెబుతున్నారు. అయినా నాటి అధికారుల్లో ఎలాంటి చలనం కలగలేదు. ఈ విషయం నేరుగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి వద్దకు వెళ్లడంతో రెండు జిల్లాల పీడీలపై చర్యలు మిగతా 6లో..

కొలికపూడి కథ.. కొలిక్కివచ్చేనా..?

'రాజకీయాల్లో హత్యలు ఉండవు.. ఆత్మహత్యలే ఉంటాయి.' అన్న నానుడి తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకు వర్తిస్తుందేమో..! వివాదాస్పద ఘటనల నేపథ్యంలో సోమవారం రెండోసారి ఆయన టీడీపీ విచారణ కమిటీ ముందు హాజరుకావడం చర్చనీయాంశంగా మారింది. పదేపదే ఆయన వివాదాల్లో చిక్కుకుంటుండటం, దుందుడుకుతనంతో వ్యవహరించడం, ఓ ప్రజాప్రతినిధిగా ఉండి అధికారుల మాదిరిగా ప్రవర్తిస్తుండటం కూడా అటు నియోజకవర్గ ప్రజలతో పాటు ఇటు టీడీపీ అధిష్ఠానానికి కూడా తలనొప్పిగా మారాయి. రెండుసార్లు కమిటీకి వివరణ ఇచ్చుకున్న ఆయన ఈసారైనా జాగ్రత్తగా ఉంటారా, లేదా అనే విషయం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

టీడీపీ క్రమశిక్షణా కమిటీ ముందుకు రెండోసారి కొలికపూడి

ఉమ్మడి కృష్ణాలోనే గతంలో ఎప్పుడూ లేని సంఘటన

ప్రజాప్రతినిధి పరిధి దాటి దుందుడుకు ప్రవర్తన

- వరుస వివాదాలతో సొంత పార్టీలోనే రచ్చ
- విమర్శలకు సమాధానం చెప్పుకోలేని పరిస్థితి
- భయభ్రాంతులకు గురవుతున్న తిరువూరు వాసులు
- ఇకనైనా మార్పు వచ్చేనో లేదోనన్న వాదనలు



(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : ఓ ఎమ్మెల్యేగా ఉండి టీడీపీ క్రమశిక్షణా కమిటీ ముందు రెండుసార్లు విచారణకు హాజరైన ఏకైక నేతగా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు నిలిచారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఇంతకు ముందెప్పుడూ ఏ ఎమ్మెల్యే కూడా ఇలా క్రమశిక్షణా కమిటీ ముందు హాజరైన దాఖలాలు లేవు. గతంలో దేవినేని ఉమామహేశ్వరరావు, వల్లభనేని వంశీ మధ్య వివాదం తలెత్తినపుడు మాత్రమే ఒకసారి టీడీపీ క్రమశిక్షణా సంఘం జోక్యం చేసుకుంది. అయితే, అప్పట్లో విచారణకు మాత్రం పిలవలేదు. ప్రజాప్రతినిధిగా వ్యవహరించాల్సిన కొలికపూడి అధికారిగా మారి వివాదాస్పద నిర్ణయాలు తీసుకోవడంతో క్రమశిక్షణా కమిటీ ముందు హాజరు కావాల్సిన పరిస్థితి వచ్చింది.

- గతంలో వైసీపీ నాయకుడు అక్రమ భవనం కట్టుకున్నాడని దానిని కూల్చేందుకు వెళ్లిన కొలికపూడి అక్కడ నానా హంగామా సృష్టించారు. అధికారులకు ఫిర్యాదు చేయకుండా ఆయన సొంత నిర్ణయాలు తీసుకోవడంపై అప్పట్లో విమర్శలు వెల్లువెత్తాయి.
- స్థానికంగా ఉన్న బెల్ట్‌షాపు తొలగింపులోనూ ఆయనే ఇదే దుందుడుకు స్వభావాన్ని ప్రదర్శించారు. ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయకుండానే సదరు బెల్ట్‌షాప్ వద్దకు వెళ్లి ఓ అధికారి మాదిరిగా హడావిడి చేసి విమర్శలపాలయ్యారు.
- నియోజకవర్గంలో పేకాట నిర్వహణకు సంబంధించి తనకు ఎమ్మెల్యే అనుమతులు ఇచ్చారని చిట్యాల సర్పంచ్ ఎక్కడో వ్యాఖ్యలు చేశారన్న విషయాన్ని కూడా కొలికపూడి వివాదాస్పదం చేసుకున్నారు. భవన నిర్మాణ కార్మికులతో సమావేశం పెట్టి సదరు సర్పంచ్‌ను బండబూతులు తిట్టడం, ఈ విషయానికి మనస్తాపం చెంది సర్పంచ్ సతీమణి ఆత్మహత్యకు ప్రయత్నించటం వివాదాస్పదంగా మారింది. ఈ విషయంలో సర్పంచ్‌ను తన కార్యాలయానికి పిలిపించి మందలిస్తే సరిపోయేదని, అలాకాకుండా అనవసరపు రాద్ధాంతంలో ఎమ్మెల్యే చిక్కుల్లో పడ్డారనే వాదన వినిపిస్తోంది.
- ఒక సిమెంట్ రోడ్డుకు వేసిన ఫెన్సింగ్‌కు సంబంధించిన వివాదంలో కూడా ఆయన ప్రత్యక్షంగా పాల్గొన్నారని, ఒక కుటుంబంపై మిగతా 6లో..

గ్రావెల్‌పై విమర్శలు

ఓ వైసీపీ నేత గ్రావెల్ తవ్వుతున్నాడని నానా యాగీ చేసిన ఎమ్మెల్యే ఆ తర్వాత అదే గ్రావెల్ క్వారీని తన సతీమణి పేరిట నిర్వహిస్తున్నారన్న విమర్శలు కూడా వస్తున్నాయి. వీటిపై కొలికపూడి సమాధానం, వివరణ ఇవ్వకపోవడం అనుమానాలకు తావిస్తోంది. కానీ, ఈ వివాదాల్లో తన తప్పేమీ లేదని కొలికపూడి వాదిస్తున్నారు. కమిటీ ముందు కూడా అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆయన వాదన నిజమే అయినా.. ఆ పేరుతో నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులను గురిచేసేలా వ్యవహరించటం మంచిది కాదన్నది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.



యువతరం చేతుల్లోనే దేశ భవిష్యత్తు

- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

8లో



నేటి నుంచి చిన్నారులకు ఆధార్‌కార్డులు

- అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో జారీకి ప్రత్యేక క్యాంపుల ఏర్పాటు

8లో

అర్జీల పరిష్కారంలో చొరవచూపండి

- కలెక్టర్ బాలాజీ

6లో

గణతంత్ర వేడుకకు ఏర్పాట్లు చేయండి

- జేసీ గీతాంజలిశర్మ

6లో

సముద్రంలో వేటకు వెళ్లి మత్స్యకారుడు గల్లంతు

6లో

పండక్కివచ్చి తిరిగెళ్తూ అనంతలోకాలకు..

గురజాడలో డివైడర్‌ను ఢీకొన్న బైక్

- తీవ్రగాయాలతో ఇద్దరు యువకులు మృతి
- మృతులది కాకినాడ జిల్లా

పమిడిముక్కల, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండగకు ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులతో సరదాగా గడిపి తిరిగి హైదరాబాద్ వెళ్తున్న ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో మరణించిన ఘటన విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున జరిగింది. పమిడిముక్కల పోలీసుల కథనం ప్రకారం... కాకినాడ జిల్లా కిర్లంపూడికి చెందిన ముక్తా నాగవీరభద్ర దుర్గ(20), పిఠాపురానికి చెందిన దాసరి నిమ్మి చంద్ర(21) హైదరాబాద్‌లో ఉంటూ సంక్రాంతి పండగకు స్వస్థలానికి వచ్చారు. పండగ సెలవులు ముగియడంతో ఆదివారం రాత్రి మోటార్ సైకిల్‌పై తిరిగి హైదరాబాద్ బయలుదేరారు. అయితే వీరు ప్రయాణిస్తున్న బైక్ పమిడిముక్కల మండలం గురజాడ సమీపంలో హైవేపై ఫ్లైఓవర్ డివైడర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నాగవీరభద్ర దుర్గ అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలైన నిమ్మి చంద్ర విజయవాడ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ కన్నుమూశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

దుర్గగుడిలో ప్రక్షాళన



ఉద్యోగులపై కొత్త ఈవో దృష్టి ‣ ప్రత్యేక సమావేశంలో క్లాస్

అవినీతి, విధుల్లో అలసత్వంపై సీరియస్ ‣ ఇక మీదట ఊరుకోబోనని హెచ్చరిక

వన్‌టౌన్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి) : దుర్గగుడిలో ప్రక్షాళన ప్రారంభమైంది. శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, మరికొందరు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని ఈవో గుర్తించినట్లు సమాచారం. డిసెంబరు 31న దేవదాయ శాఖ అడిషనల్ కమిషనర్‌గా వ్యవహరిస్తున్న కె.రామచంద్రమోహన్.. ఈవోగా బాధ్యతలు తీసుకున్నారు. నాటి నుంచి ఆయన ఆలయంపై ప్రత్యేక దృష్టి సారించారు.

సమావేశాల్లో క్లాస్

నిబంధనల ప్రకారం దుర్గగుడిలో భక్తులకు కావాల్సిన వసతులు, ఏర్పాట్లు చేయట్లేదని, కొందరు ఉద్యోగులు విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, మరికొందరు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని ఈవో గుర్తించారు. పాలనను గాడిలో పెట్టేందుకు ఆయన అన్ని విభాగాల అధికారులు, సిబ్బందితో వేర్వేరుగా సోమవారం సమావేశాలు నిర్వహించారు. తాను బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఉద్యోగులు నిబంధనల మేరకు విధులు నిర్వహించి, భక్తులకు కనీస వసతులు కల్పించాలని, దేవస్థానం ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవటంతో పాటు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నాటి సమావేశంలో ఆయన ఉద్యోగుల వివరాలు, ఎంత మంది విధులు నిర్వహిస్తున్నారు, వారిలో ఎన్ఎంఆర్‌లు, కాంట్రాక్టు సిబ్బంది, అవుట్ సోర్సింగ్ సిబ్బంది, పర్మినెంట్ ఉద్యోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులు సక్రమంగా విధులకు హాజరై బయోమెట్రిక్ నమోదు చేస్తున్నారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. బయోమెట్రిక్ పాయింట్లు ఎన్ని ఉన్నాయి, ఏయే ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు.. వంటి అంశాలపై ఆరా తీశారు. కొన్ని విభాగాల ఉద్యోగులు బయోమెట్రిక్ నమోదు చేయటం లేదని, కొందరు విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిసి ఈవో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఒక అధికారిని హెచ్చరించినట్లు తెలిసింది. ఓ విభాగం అధికారులు కనీసం ముఖ్యమైన అంశాలను కూడా తన దృష్టికి తీసుకురావట్లేదని ఈవో ప్రశ్నించగా, సదరు అధికారులు మౌనంగా ఉండిపోయారు. అలాగే, దేవదాయ శాఖ కమిషనర్ ఆదేశాలు కూడా ఎందుకు అమలు చేయట్లేదని నిలదీశారు. రాష్ట్రంలో ఏ దేవస్థానంలో లేనివిధంగా దుర్గగుడిలో ఉద్యోగులు వ్యవహరిస్తున్నారని, కనీసం భక్తులకు కల్పించాల్సిన వసతులు కూడా లేవని మండిపడ్డారు. ఇప్పటికైనా ఉద్యోగులందరూ సక్రమంగా విధులు నిర్వహించి దేవస్థాన పవిత్రతను కాపాడాలని అధికారులను ఆదేశించారు.

సీనియర్ అసిస్టెంట్ వేణు సస్పెన్షన్

విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలతో మిగతా 6లో..



కలెక్టర్ లక్ష్మీశకు వినతిపత్రం అందజేస్తున్న ఎన్ఎస్ఎల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు

ఆయకట్టుకు నీరివ్వండి

» ఎన్ఎస్ఎల్‌బీసీ అధికారికి కోట వీరబాబు వినతి

నందిగామ/చందర్లపాడు, జనవరి 20 (ఆంధ్రజ్యోతి) : ఎత్తిపోతల పథకాల ఆయకట్టు రైతుల అవసరాలు తీర్చేందుకుగాను పులిచింతల నుంచి నీటిని విడుదల చేయాలని ఎన్ఎస్‌పీ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు సూచించారు. ఎన్ఎస్ఎల్‌బీసీ పర్యవేక్షణ అధికారిగా బాధ్యతలు చేపట్టిన మోహిద్దీన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాలువల పరిస్థితి, నీటి లభ్యత, వినియోగం తదితర అంశాలపై చర్చించారు. ప్రస్తుత్తం ఎత్తిపోతల పథకాల ఆయకట్టులో ఆహార, వాణిజ్య పంటలు సాగవుతున్నాయని కోట చెప్పారు. సదరు పంటలకు మరో రెండునెలల పాటు నీటి అవసరం ఉందని ఆయన చెప్పారు. ప్రస్తుతం ఉన్న నదీ ప్రవాహం వల్ల ఎత్తిపోతల పథకాలకు నీరు అందడం లేదన్నారు. దీనివల్ల రైతులు పంటలు నష్టపోవాల్సి వస్తుందని చెప్పారు. తక్షణమే నీటి విడుదలకు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎస్ఈ మోహిద్దీన్ నీటి లభ్యతను పరిశీలించి తక్షణమే విడుదలకు చర్యలు చేపడతామని చెప్పారు.

● విజయవాడలో ఎన్ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్ కమిటీ కార్యాలయం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశకు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు వినతి పత్రం అందజేశారు. సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ఆయన విజయవాడలో ప్రాజెక్ట్ కమిటీ కార్యాలయంతో పాటు నందిగామ ఎన్ఎస్‌పీ కార్యాలయంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు కార్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరారు. నందిగామలో ఎన్ఎస్‌పి భవనాలు శిథిలావస్థకు చేరాయని, వాటి నిర్మాణానికి, రైతు శిక్షణా కేంద్రాల ఏర్పాటుకు నిధులు కేటాయించాలని కోరారు. చందర్లపాడు గ్రామంలో డ్రెయిన్ల నిర్మాణానికి నిధులు అందించాలని కోరారు.



కలెక్టర్ లక్ష్మీశాకు సమస్యలు వివరిస్తున్న తాతయ్య

సమస్యలు పరిష్కరించండి

» నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్‌కు తాతయ్య వినతి

జగ్గయ్యపేట, జనవరి 20 (ఆంధ్రజ్యోతి) : జగ్గయ్యపేట నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులు, సమస్యలపై ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య జిల్లా కలెక్టర్ లక్ష్మీశాను కలసి వినతిపత్రం సమర్పించారు. డీఎంఎఫ్ ఫండ్స్ విడుదల చేయాలని, పట్టణంలో విలియంపేట రోడ్డులో డంపింగ్‌యార్డు స్థలాన్ని మార్చాలని కోరారు. నియోజకవర్గంలో సీలింగ్ ల్యాండ్‌ల వివరాలు తహసీల్దార్ ఆఫీసులో ఉండాలని, వాటిని ఆక్రమించి అనుభవిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, ఐటీ పార్కును ఏర్పాటు చేయాలని కోరారు. ఆయనతో పాటు మునిసిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి షైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్ నకిరికంటి వెంకటి, నోముల రఘులు ఉన్నారు.

● పట్టణంలో విలియంపేట వాసుల తాగునీటి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని, స్వయంగా సందర్శించాలని ఎమ్మెల్యే తాతయ్య పబ్లిక్ హెల్త్ డీఈఈ స్వామి నాయుడును విజయవాడలో ప్రత్యేకంగా కలిసి కోరారు.

● పట్టణంలో శాప్ నిర్మించిన స్విమ్మింగ్‌ఫూల్‌ను మునిసిపాలిటికి అప్పగించాలని శాప్ చైర్మన్ అనిమి రవినాయుడును ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో తాతయ్య కలిసి కోరారు. పట్టణంలో ఉన్న రెండు క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేసి సౌకర్యాలు పెంచాలన్నారు. తాతయ్య సూచనమేరకు త్వరలోనే శాప్ అధికారులను పంపి నివేదిక తెప్పించుకుంటామని శాప్ చైర్మన్ హామీ ఇచ్చారన్నారు.



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న జేసీ గీతాంజలి శర్మ, అధికారులు

గణతంత్ర వేడుకకు ఏర్పాట్లు చేయండి

» అధికారులకు కృష్ణా జేసీ గీతాంజలిశర్మ ఆదేశం

మచిలీపట్నం, జనవరి 20 (ఆంధ్రజ్యోతి) : గణతంత్ర వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని కృష్ణా జిల్లా జేసీ గీతాంజలిశర్మ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశపుహాలులో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక(మీ కోసం)కార్యక్రమంలో భాగంగా అధికారులతో కలిసి ఆమె ప్రజలనుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈనెల 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించాలని, నూతనంగా ఓటుహక్కు పొందిన వారికి ఫొటో ఓటరుగుర్తింపు కార్డులు అందజేయడంతోపాటు, ఎక్కువసార్లు ఓటుహక్కు వినియోగించుకున్న వృద్ధులను గుర్తించి సన్మానించాలన్నారు. ఈనెల 26న మచిలీపట్నం పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లో గణతంత్ర వేడుకలకు పూర్తిస్థాయి ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాప్రగతిని చాటిచెప్పేలా శకటాలు, స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. వివిధ శాఖలలో మీకోసం అర్జీలు పెండింగ్ ఉంటున్నాయని, త్వరితగతిన అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టు ధిక్కరణ కేసులపైనా అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఆర్డీవో కె.స్వాతి, పౌరసరఫరాలశాఖ జిల్లా మేనేజర్ పద్మాదేవి, మెప్మా పీడీ సాయిబాబు, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, పంచాయతీరాజ్ ఎస్ఈ రమణారావు, డ్వామా పీడీ కేవీ శివరామప్రసాద్ యాదవ్, వ్యవసాయశాఖ అధికారి పద్మావతి పాల్గొన్నారు.

దుర్గగుడిలో పదిమంది పరిచారికలకు శాశ్వత కొలువు

» ఆదేశాలు జారీ చేసిన దేవదాయ శాఖ

విజయవాడ, జనవరి 20(ఆంధ్రజ్యోతి) : దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో పది పరిచారికుల సర్వీసును రెగ్యులరైజ్ చేస్తూ దేవదాయ శాఖ సోమవారం ఉత్తర్వులను జారీ చేసింది. కె.నాగరాజు, కె.కేశవరావు, ఎంవీఎస్ శాస్త్రి, ఎస్.శ్రీనివాసశర్మ, సీహెచ్.పిచ్చయ్య శాస్త్రి, ఎం.రాధాకృష్ణమూర్తి, పి.అశ్వనీకుమార్, జి.రామారావు, కె.ప్రవీణ్ శాస్త్రి, కె.ప్రశాంత్‌శాస్త్రిలు 2005 జూన్ 18 నుంచి అర్చకులకు సహాయకులుగా పనిచేస్తున్నారు. వారిని రెగ్యులరైజ్ చేశారు.

చెత్త సేకరణలోనూ.. వసూళ్లు!

» రైతుబజార్లలో పారిశుద్ధ్యం ముసుగులో దోపిడీ
» శాశ్వత దుకాణాల నుంచి రూ.1200 వసూలు
» రైత్వారీ షాపులకు రూ.500
» నెలకు వసూలు రూ.11.15లక్షలు
» సిబ్బందికి చెల్లింపులు రూ.4.48లక్షలు
» మిగిలిన నిధులు స్వాహా



రైతు బజారులో చెత్త సేకరిస్తున్న సిబ్బంది

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

కూరగాయలు విక్రయించి వ్యాపారులు ఆదాయం పొందుతుంటే.. అదే వ్యాపారులను పారిశుద్ధ్యం ముసుగులో నిలువు దోపిడీ చేస్తున్నారు అధికారులు. జిల్లాలోని రైతుబజార్లలో జరుగుతున్న తంతు ఇది. ప్రభుత్వం చెత్త నుంచి సంపదను సృష్టిస్తామని చెబుతుంటే, రైతుబజార్లలోని ఎస్టేట్ అధికారులు మాత్రం చెత్త నుంచి లక్షలాది రూపాయలు వెనుకేసుకుంటున్నారు. వ్యాపారుల నుంచి పారిశుద్ధ్య రుసుము వసూలు చేస్తున్న ఈవోలు సిబ్బందికి అరకొర వేతనాలు ఇచ్చి మిగిలిన మొత్తాన్ని జేబుల్లో వేసుకుంటున్నారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ నిబంధనలు రూపొందించకపోవడంతో ఈవోలు చెలరేగిపోతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో సుమారు 12 రైతు బజార్లు ఉన్నాయి. ప్రతి రైతుబజార్‌లో శాశ్వత దుకాణాలు, రైత్వారీ దుకాణాలు ఉంటాయి. విభిన్న ప్రతిభావంతులు, డ్వాక్రా సంఘాలు, రైతు సొసైటీలకు శాశ్వత దుకాణాలను కేటాయిస్తారు. ఇవి కాకుండా పండించిన పంటలను నేరుగా రైతుబజార్లలో విక్రయించుకునేందుకు రైతులకు రైత్వారీ దుకాణాలను ఇస్తారు. జిల్లాలో ఉన్న రైతుబజార్లలో 513 శాశ్వత దుకాణాలు, 1000 రైత్వారీ దుకాణాలున్నాయి. శాశ్వత దుకాణాల నుంచి నెలకు అద్దె రూపంలో రూ.9500లు వసూలు చేస్తారు. రైత్వారీ దుకాణాల నుంచి ఎలాంటి అద్దెను వసూలు చేయరు. ఇక్కడ కూరగాయలు విక్రయించడం, దిగుమతి చేయడం వల్ల వచ్చిన చెత్తను తొలగించడానికి పారిశుద్ధ్య సిబ్బంది ఉంటారు. ఒక్కో రైతుబజార్‌లో ఆరు నుంచి ఎనిమిది మంది వరకు సిబ్బంది పనిచేస్తారు. వాళ్లంతా రెండు విడతలుగా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కొంతమంది.. మధ్యాహ్నం నుంచి రైతుబజార్లు మూసివేసే వరకు మరికొంతమంది పని చేస్తారు. వారికి వేతనాలుగా కొన్ని రైతుబజార్లు రూ.8వేలు చెల్లిస్తుంటే, మరికొన్ని రైతుబజార్లు రూ.6వేలు చెలిస్తున్నాయి.

ఇష్టానుసారంగా వసూళ్లు

రైతుబజార్లలో పారిశుద్ధ్య నిర్వాహణకు వ్యాపారులు, రైతుల నుంచి ప్రతినెలా కొంత మొత్తాన్ని అధికారులు వసూలు చేస్తున్నారు. శాశ్వత దుకాణాల నుంచి నెలకు రూ.1200, రైత్వారీ దుకాణాల నుంచి రూ.500 వసూలు చేస్తున్నారు. శాశ్వత దుకాణాల నుంచి రూ.6,15,600లు, రైత్వారీ దుకాణాల నుంచి రూ.5లక్షలు మొత్తం రూ.11,15,600లు వసూలు చేస్తున్నారు. పారిశుద్ధ్య సిబ్బందికి వేతనాలుగా సుమారుగా రూ.4లక్షలు ఇస్తున్నారు. మిగిలిన నిధులకు ఎక్కడా జవాబుదారీతనం ఉండడం లేదు. ఈ డబ్బులు ఏమవుతున్నాయో అడిగే నాథుడు మార్కెటింగ్ శాఖలో కనిపించడం లేదు. ఈ నిధులను బ్యాంక్ ఖాతాల్లో జమచేసే అవకాశం లేకపోవడంతో ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు వ్యవహరిస్తున్నారు. దుకాణాల నుంచి వసూలు చేయాల్సిన అద్దెలకు సంబంధించి మార్కెటింగ్ శాఖ స్పష్టమైన విధి విధానాలు ఖరారు చేసింది. ప్రతి ఏడాది దుకాణాలకు ఉన్న అద్దెను పదిశాతం పెంచాలి.

● వైసీపీ ప్రభుత్వం మార్కెటింగ్ శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసింది. రైతుబజార్ల అభివృద్ధి, సదుపాయాలపై దృష్టిసారించలేదు. దీనితో అద్దె పెంపును ఈవోలు గాలికి వదిలేశారు. పారిశుద్ధ్య వసూళ్లలో భారీగా ఆదాయం వస్తుండడంతో దానిపైనే దృష్టి పెట్టారు. మార్కెటింగ్ శాఖ ఎలాంటి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలో ఉన్న 12 రైతుబజార్లలో ఇదే పరిస్థితి ఉంది. మార్కెటింగ్‌శాఖ అధికారులు ఇప్పటికైనా పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించి రుసుమును అద్దెతోపాటు వసూలు చేసి ఆ వేతనాలను సిబ్బంది ఖాతాల్లో జమచేస్తే బాగుంటుందన్న అభిప్రాయం పారిశుద్ధ్య సిబ్బంది నుంచి వినిపిస్తోంది.

అర్జీల పరిష్కారంలో చొరవచూపండి

» కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ

పామర్రు, జనవరి 20 (ఆంధ్రజ్యోతి) : ప్రజల అర్జీలకు అధికారులు నిర్లక్ష్యం చూపకుండా ఎప్పటికప్పుడు పరిష్కార మార్గం చూపాలని కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. పామర్రు తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్‌లో ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజాతో కలసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.



ప్రజలనుంచి అర్జీలు స్వీకరిస్తున్న కృష్ణా కలెక్టర్ బాలాజీ

పామర్రు మండలంనుంచి వచ్చిన సమస్యల్లో ముఖ్యమైనవి: మచిలీపట్నం- విజయవాడ ప్రధాన రహదారిపై మండల పరిధీలోని బల్లిపర్రు అడ్డరోడ్డు వద్ద జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణ చర్యల్లో భాగంగా ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటుకు జాతీపామర్రుతో పాటు పెదపారుపూడి, పమిడిముక్కల, తోట్లవల్లూరు మండలాలకు చెందిన వివిధ సమస్యల పరిష్కారం కోసం పలువురు కలెక్టర్‌కు వినతి పత్రాలు అందించారు.

పామర్రులో టిడ్కో గృహాల ఏర్పాటుకు చర్యలు



స్థల పరిశీలనలో కలెక్టర్

పట్టణంలో పేదలకు టిడ్కో గృహాలు నిర్మించి ఇచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాలాజీ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. గత ప్రభుత్వ హయాంలో స్థానిక చల్లపల్లి రోడ్డులో రైతుల నుంచి కొనుగోలు చేసిన 30 ఎకరాల భూముల్లో గృహనిర్మాణాల వల్ల రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయని పలువురు కోర్టులను ఆశ్రయించారు. దీంతో పేదల ఇళ్ల స్థలాలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. ఆ భూములను సోమవారం కలెక్టర్ బాలాజీ, ఎమ్మెల్యే కుమార్‌రాజాతో కలసి పరిశీలించారు. భూములను అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు టిడ్కో ప్రాజెక్టు అధికారి చిన్నోడుతో కలెక్టర్ ఫోన్లో సంప్రదించారు. వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ గూడపాటి రవికాంత్, ఎంపీడీవో జ్యోతి, గౌడకార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి, కృష్ణాడెల్టా ప్రాజెక్టు వైస్‌చైర్మన్ వల్లూరిపల్లి గణేష్, డిప్యూటీ తహసీల్దార్ గోపాలరావు, పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ సలీం, సీడీపీవో భానుశ్రీ, ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు.



పోరంకిలో జాబిల్లి ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

ఈ తరం వారికీ జాబిల్లి సేవలు

» ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, జనవరి 20 (ఆంధ్రజ్యోతి) : చిన్నపిల్లలకు అద్భుతంగా వైద్య సేవలందించిన జాబిల్లి ఆసుపత్రి తిరిగి అందుబాటులోకి రావడం ఆనందంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ వ్యాఖ్యానించారు. సోమవారం పోరంకిలో అక్కినేని ఆసుపత్రి ప్రాంగణంలో జాబిల్లి ఆసుపత్రిని ప్రారంభించి మాట్లాడారు. తమ తరం పిల్లలు జాబిల్లిలో చక్కని వైద్య సేవలు పొందేవారని.. తిరిగి ఈ తరానికి కూడా జాబిల్లి వైద్యులు వారి విలువైన సేవలను అందించాలని ఆకాంక్షించారు. డాక్టర్ అక్కినేని మణి సారథ్యంలో డాక్టర్ దేవభక్తుని నరేంద్ర, డాక్టర్ సౌజన్య యలవర్తిల వంటి అనుభవజ్ఞులయిన నియోనటాలజిస్ట్, పీడియాట్రీషియన్‌ల సేవలు స్థానికులకు అందడం సంతోషదాయకమన్నారు. చిన్నారులు, నెలలు నిండకుండానే పుట్టే పిల్లలకు అత్యాధునిక సేవలు అందుబాటులో ఉంచడం గొప్ప విషయమన్నారు. ముందుగా డాక్టర్ మణి, డాక్టర్ పరిమిలతో కలిసి ఎమ్మెల్యే ఆసుపత్రిని ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు అనుమోలు ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

కదలరు.. వదలరు..

(5వ పేజీ తరువాయి)

తీసుకున్నారు. ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల పీడీలను విధుల నుంచి తప్పించారు. అయినప్పటికీ రెండు కార్యాలయాలు ప్రస్తుతం ఉన్న భవనంలోనే కొనసాగుతున్నాయి.

చిత్తశుద్ధి లేని ప్రయత్నాలు

కార్యాలయాల మార్పునకు సంబంధించి ఎన్టీఆర్ జిల్లా అధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఒక నాటకాన్ని, కృష్ణాజిల్లా అధికారులు చేస్తున్న ప్రయత్నాలు మరో నాటకాన్ని తలపిస్తున్నాయి. కానూరు కృష్ణాజిల్లా పరిధిలోకి వస్తుంది కాబట్టి కార్యాలయాన్ని మచిలీపట్నానికి మార్చాల్సిన అవసరం లేదన్న వాదనను ఆ జిల్లా అధికారులు వినిపిస్తున్నారు. కృష్ణాజిల్లా ఐసీడీఎస్‌కు నోడల్ అధికారిగా వ్యవహరించే అధికారి ఈ భవనానికి చెంతనే ఉండటంతో మార్పునకు సంబంధించిన ప్రయత్నాలు జరగడం లేదని సమాచారం. ఇప్పటికే సస్పెండ్ అయిన పీడీ మాత్రం తాను మళ్లీ ఈ కార్యాలయం నుంచే విధులు నిర్వర్తిస్తానని సిబ్బందితో చెబుతున్నట్టు సమాచారం. కృష్ణాజిల్లా ఐసీడీఎస్ కార్యాలయాన్ని మచిలీపట్నానికి మార్చాల్సిన అవసరం లేదని, ప్రస్తుతం ఉన్న భవనంలోనే కొనసాగించవచ్చని జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ ఉత్తర్వులను అత్యంత గోప్యంగా ఉంచారు. ఇక ఎన్టీఆర్ జిల్లా ఐసీడీఎస్ అధికారులు మాత్రం తలో ప్రయత్నం చేస్తున్నారు. ఇంతకుముందున్న వాసవ్య మహిళా మండలి సమీపంలో ఉన్న భవనంలోకి వెళ్లాలని భావించారు. ఈ భవనం ఖాళీ లేదని యజమానులు చెప్పారు. ఇప్పుడు గవర్నరుపేటలోని ఎన్టీఆర్ కాంప్లెక్స్ మూడో అంతస్తులోకి మార్చాలని భావిస్తున్నారు. దీనిపై సిబ్బంది ఆసక్తిని చూపించట్లేదు. ప్రస్తుతం ఈ కార్యాలయం కానూరులో ఉండటంతో సిబ్బంది ఆ పరిసర ప్రాంతాల్లో నివాసాలు ఉంటున్నారు. ఇప్పుడు ఎన్టీఆర్ కాంప్లెక్స్‌లోకి మారిస్తే.. వాహనాల పార్కింగ్ సమస్యతో పాటు దూరంగా ఉంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ కాకపోతే మాంటిస్సోరి కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఇప్పటికే ఇక్కడ సబ్‌కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాలు ఉన్నాయి. ఇక ఇక్కడ భవనాలు ఖాళీ లేవని తెలుస్తోంది.

నత్తనడక..

(5వ పేజీ తరువాయి)

యజమానులు ఎన్నో ఏళ్లగా సముద్ర ముఖద్వారం వద్ద మేటను శాశ్వత పద్ధతిలో తొలగించాలని ప్రభుత్వాలను కోరుతూ వచ్చారు. గిలకలదిండి హార్బర్ సమీపంలోని సముద్ర ముఖద్వారం పూడిక తీత పనులు చేయడంతోపాటు, అన్ని వసతులతో కూడిన ఇతర భవనాల నిర్మాణానికి రూ.348 కోట్లతో పనులకు రూపకల్పన చేశారు. 2021 జూన్‌లో పనులను ప్రారంభించారు. 10.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను డ్రెడ్జింగ్ చేయాలని, సముద్ర ముఖద్వారం వద్ద 14 అడుగుల లోతు ఉండేలా చూడాలని నిర్ణయించారు.

నిధులు విడుదల చేయకుండా గత ప్రభుత్వం జాప్యం

గిలకలదిండి హార్బర్ అభివృద్ధి పనుల నిమిత్తం కేంద్ర ప్రభుత్వం 60శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు కేటాయించాలి. ఈ పనులు 60 శాతం మేర పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం వాటా నిధులను మాత్రమే వినియోగించి ఇప్పటివరకు పనులు చేశారనే విమర్శలు ఉన్నాయి. గత రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన నిధులను సక్రమంగా విడుదల చేయకపోవడంతోనే పనుల్లో ఆలస్యం జరుగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కడప జిల్లాకు చెందిన ఎంఆర్‌కేఆర్ సంస్థకు ఈ పనులను అప్పగించగా, ఈ సంస్థ కేఎస్ఆర్ అనే మరో సంస్థకు సబ్ కాంట్రాక్టుకు పనులు ఇచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. పనులను సబ్ కాంట్రాక్టు తీసుకున్న సంస్థ జిల్లాకు చెందిన పలువురు కాంట్రాక్టర్లతో హార్బర్ పనులను చేయిస్తోంది. హార్బర్ అభివృద్ధికి కేటాయించిన భూమిలో, సౌత్ బ్రేక్ వాటర్ వద్ద భవనాల నిర్మాణం జరగాల్సి ఉంది. ఈ భవనాల నిర్మాణం అసంపూర్తిగానే ఉంది. ఈ భవనాల నిర్మాణం చేయాలని సబ్ కాంట్రాక్టర్లకు పురమాయించినా ఎవ్వరూ ముందుకు రావడంలేదు. కూటమి ప్రభుత్వం ఈ పనులను వేగవంతం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు కోరుతున్నారు.

సముద్రంలో వేటకు వెళ్లి మత్స్యకారుడు గల్లంతు



నాంచారయ్య

నాగాయలంక, జనవరి 20 (ఆంధ్రజ్యోతి) : సంగమేశ్వరం శివారు పాత ఉపకాలి గ్రామానికి చెందిన కోలా నాంచారయ్య (36) ఆదివారం సాయంత్రం గుల్లలమోద సమీపంలో సముద్రంలోకి తోటి కలాసులతో కలసి పడవలో చేపల వేటకు వెళ్లాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం ప్రమాదవశాత్తు గల్లంతైనట్టు అవనిగడ్డ మత్స్యశాఖ ఏడీ ఆర్ ప్రతిభ తెలిపారు. నాంచారయ్య కోసం మత్స్యకారులతో పడవలో గాలింపు చర్యలు చేపట్టినట్టు ఆమె తెలిపారు. నాంచారయ్యకు భార్య ఉంది. గల్లంతైన మత్స్యకారులను లోతైన సముద్రంలో వెతికించే నైపుణ్యాలు మత్స్యశాఖకు లేనందున ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని మత్స్యకార నేత లకనం నాగాంజనేయులు కోరారు.

సమాచారం లేకుండా విచారణ!

» పంట నష్ట పరిహారంపై కొనసాగుతున్న విచారణ

తోట్లవల్లూరు : పంట నష్టపరిహారం అవకతవకలపై విచారణ కొనసాగుతోంది. తోట్లవల్లూరు వ్యవసాయ కార్యాలయంలో సోమవారం అగ్రికల్చర్ డీడీ ఎస్.మనోహర్ విచారణ నిర్వహించగా పలువురు రైతులు తమకు పరిహారం అందలేదని అర్జీలు అందజేశారు. విచారణ విషయం రైతులందరికీ తెలియటం లేదని, ముందురోజు ప్రచారం చేసి విచారణకు వస్తే ఫలితం ఉంటుందని రైతు లంక అశోక్‌కుమార్ సూచించారు.

దుర్గగుడిలో ప్రక్షాళన

(5వ పేజీ తరువాయి)

దేవస్థాన సీనియర్ అసిస్టెంట్ డీవీవీజేకే ప్రసాద్ అలియాస్ వేణును సస్పెండ్ చేస్తూ ఈవో రెండు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేశారు. తాను ఈవోగా బాధ్యతలు స్వీకరించి పది రోజులైనా అంతర్గతంగా ఉంచాల్సిన ఫైల్స్‌ను అప్పగించలేదని, అనుమతి లేకుండా స్వయంగా ఓచర్లు ఇచ్చారని, దేవదాయ శాఖ నిబంధనలు ఉల్లంఘించారని, ఇంకా పలు అభియోగాలపై వేణును సస్పెండ్ చేస్తూ వారంలో సంజాయిషీ ఇవ్వాల్సిందిగా తెలిపారు.

కొలికపూడి కథ.. కొలిక్కివచ్చేనా..?

(5వ పేజీ తరువాయి)

దాడికి పాల్పడ్డారన్నది తాజా అభియోగం. ఈ వివాదంపైనే ఆయన టీడీపీ విచారణ కమిటీకివివరణ ఇచ్చుకున్నారు. వైసీపీ వార్డు సభ్యుల కుటుంబాన్ని ఆయన ప్రస్తావిస్తూ గతంలో ఈ కుటుంబం జవహర్, స్వామిదాసులపైనే దాడులకు పాల్పడిందని ఆరోపించారు. ఇది వాస్తవమే అయినా.. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవటానికి యంత్రాంగం ఉందని, కొలికపూడి దుందుడుకుతనం అవసరం లేదనే వాదన వినిపిస్తోంది.

పెసర.. ధర పతనం!

పెసలు కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు చేతులెత్తి వేడుకుంటున్నారు. మద్దతు ధర కంటే మార్కెట్ ధర క్వింటాకు రూ. 2000 పైగా తక్కువగా ఉంది. మద్దతు ధర కోసం మూడు నెలల నుంచి మార్కెట్ యార్డు చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నప్పటికీ ఎవరూ పట్టించుకోవటం లేదని రైతులు వాపోతున్నారు.



కంచికచర్ల మార్కెట్ యార్డు గోదాముల్లో నిల్వ చేసిన పెసల బస్తాలు

(ఆంధ్రజ్యోతి - కంచికచర్ల)

ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన పెసర పంట సెప్టెంబరు నెలలో రైతుల చేతికొచ్చింది. అప్పట్లో క్వింటా రూ.7వేల ధర ఉంది. నష్టం వచ్చినప్పటికీ పలువురు రైతులు రబీ సీజన్ వ్యవసాయ పనుల కోసం పెసలను వ్యాపారులకు విక్రయించారు. కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో పలువురు రైతుల వద్ద ఇంకా ఐదారు వేల క్వింటాళ్ల పెసలు ఉన్నాయి. కొంతమంది రైతులు మార్కెట్ యార్డులో ఓపెన్ గోదాముల్లో ఉంచగా, ఇంకొంత మంది ఇళ్లల్లో నిల్వ చేశారు. పురుగు ఆశించకుండా, నాణ్యత దెబ్బతినకుండా ఉండేందుకు ఎక్కువ మంది రైతులు శీతల గిడ్డంగుల్లో నిల్వ చేశారు. మూడు నెలల నుంచి రైతులు మద్దతు ధర కోసం నిరీక్షిస్తున్నారు. స్థానిక యార్డు చుట్టూ తిరుగుతున్నారు. పెసల కొనుగోళ్లకు సంబంధించి మార్క్‌ఫెడ్ అధికారులు ఎలాంటి ప్రకటన చేయటం లేదు. తొలుత శాంపిల్స్ సేకరించిన అధికారులు తర్వాత ఎందువల్లనో మిన్నకుండిపోయారు. అధికారుల సూచన మేరకు రైతులు రైతు భరోసా కేంద్రాల్లో సీఎం యాప్‌లో తమ పేర్లు నమోదు చేసుకున్నారు. నమోదును ధృవీకరిస్తూ, కొనుగోలు తేదీ త్వరలో తెలియ చేస్తామంటూ రైతులకు నవంబరు రెండో వారంలో మేసేజ్‌లు కూడా వచ్చాయి. ఆ తర్వాత ఉలుకూ, పలుకూ లేదు.

పెసలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.8,558లు. ప్రస్తుతం బయటి మార్కెట్లో క్వింటా రూ. 6వేల నుంచి రూ. 6,200 ధర మాత్రమే ఉంది. వ్యాపారులకు అమ్మితే క్వింటా రూ. 25 వందలు నష్టపోయే పరిస్థితి. మద్దతు ధరకు మార్క్‌ఫెడ్ కొనే విషయంలో పాలకులు స్పందించటం లేదని రైతులు వాపోతున్నారు. తమ గురించి ఎవరూ పట్టించుకోక పోవటంతో ఏం చేయాలో తెలియటం లేదంటూ రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు రోజులు గడిచేకొద్దీ పెసలు దెబ్బతింటాయోమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

» గిట్టుబాటుకాని మద్దతు ధర
» శీతల గిడ్డంగుల్లో పంట నిల్వలు
» మార్కెట్ యార్డుచుట్టూ తిరిగినా ఫలితం శూన్యం
» ఆదుకోవాలని రైతుల వేడుకోలు

నష్టపోతున్నా కొనటం లేదు



\- మాగంటి వెంకట్రావు

బయట మార్కెట్లో విక్రయించటం వల్ల రైతులు నష్టపోతున్నారని తెలిసినప్పటికీ పాలకుల్లో, అధికారుల్లో చలనం లేదు. మార్క్‌ఫెడ్ అధికారులు మద్దతు ధరకు ఎందుకు కొనటం లేదో తెలియటం లేదు. నా వద్ద 50 క్వింటాళ్ల పెసలు ఉన్నాయి. శీతల గిడ్డంగిలో నిల్వ చేశాను. కంచికచర్ల రైతు సేవా కేంద్రంలో పేరు నమోదు చేయించాను. కొనుగోలు తేదీ తెలియచేస్తామంటూ 50 రోజుల క్రితం నాకు మేసేజ్ వచ్చింది. ఇప్పటి వరకు తేదీ తెలపలేదు. ఒక్క కిలో కూడా కొనలేదు. యార్డు చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నాం.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	148, 157, 168
చికెన్ విత్ స్కిన్	286
చికెన్ స్కిన్‌లెస్	296

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 500

పేరంటాలమ్మ ఆలయంలో అన్న సంతర్పణ

గుణదల, జనవరి 20 : రామవరప్పాడులోని వెంకమ్మ పేరంటాలమ్మ ఆలయంలో సంక్రాంతి జాతర ముగింపును పురస్కరించుకుని నిర్వహించిన అన్న సంతర్పణకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. వెంకమ్మ పేరంటాలమ్మ జాతరను రామవరప్పాడు, ప్రసాదంపాడు గ్రామ పెద్దలు, పోలీసుల సహకారంతో ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని ఆలయ కార్య నిర్వహణ అధికారిణి పి.ప్రియాంక తెలిపారు. సోమవారం నిర్వహించిన అన్న సంతర్పణకు ఎస్ఎల్‌వీ గ్రూప్ చైర్మన్ పెనుమత్స శ్రీనివాసరాజు, నిడమానూరులోని డిల్లీ పబ్లిక్ స్కూల్ అధినేత పరిమి నరేంద్రబాబులు ఆర్థికసాయం అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కొల్లా ఆనంద్‌కుమార్, పటమట సీఐ పవన్ కిషోర్, ఈవో ప్రియాంక పాల్గొన్నారు.

బాపులపాడు తహసీల్దార్‌గా మురళీకృష్ణ బాధ్యతల స్వీకారం



బాధ్యతలు స్వీకరిస్తున్న మురళీకృష్ణ

హనుమాన్‌జంక్షన్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి) : బాపులపాడు తహసీల్దార్‌గా బి. మురళీకృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన్ని కలెక్టరేట్ నుంచి బాపులపాడుకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన వి.నాగభూషణంను జిల్లా కలెక్టరేట్‌కు బదిలీ చేశారు. ఎన్నికల తరువాత గత ఏడాది ఆగస్టులో నాగభూషణం ఈ మండలానికి నియమితులయ్యారు. అతి తక్కువ కాలంలో ఆయన బదిలీ కావడం చర్చనీయాంశంగా మారింది.

రైతులకు నిరంతరాయంగా విద్యుత్ ఇవ్వాలి: కౌలు రైతు సంఘం

కంకిపాడు, జనవరి 20 (ఆంధ్రజ్యోతి) : రైతులకు నిరంతరాయంగా 9 గంటల ఉచిత విద్యుత్ అందించాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు అన్నారు. స్థానిక మండేపూడి నాగభూషణ్‌రెడ్డి భవన్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆగస్టు నెలలో వచ్చిన వరదల కారణంగా రైతులు తీవ్రంగా నష్ట పోయారన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన అరకొర సాయం ఏ మూలకు సరిపోతుందని ప్రశ్నించారు. అర్థిక ఇబ్బందుల్లో ఉన్న రైతులను, కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, రైతులకు అవసరమైన 9 గంటల విద్యుత్ నిరంతరాయంగా అఅందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వి. శివశంకరరావు, సిహెచ్ శ్రీ హరి, జె. రవి, వి. మరియదాసు, వై. జోజి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేత శేషగిరిరావు అనారోగ్యంతో మృతి



శేషగిరిరావు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ నాయకుడు, కాకులపాడు గ్రామ ప్రముఖుడు వెలగపూడి శేషగిరిరావు(61) అనారోగ్య కారణాలతో సోమవారం మృతి చెందారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. గత కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతూ శేషగిరిరావు మృతి చెందాడు. శేషగిరిరావు భార్య రమాదేవి కాకులపాడు పీఏసీఎస్ చైర్మన్‌గా రైతులకు సేవలందించారు.



ప్రభుత్వ ఆసుపత్రికి కుర్చీలు అందజేస్తున్న ముచ్చర్ల గిరిబాబుతో నండూరి శర్మ,

సీహెచ్‌సీకి కుర్చీల వితరణ

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లోని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్ల ద్వారా వైద్యసేవలను మరింత విస్తృతం చేసేందుకు దాతలు సహకరించడం అభినందనీయమని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మరడాని సుధారాణి అన్నారు. పెరికీడులోని అయుష్మాన్ భారత్ మందిర్‌కు ముచ్చర్ల గిరిబాబు 10కుర్చీలను సోమవారం వితరణ చేశారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్ల సౌకర్యార్థం తల్లిదండ్రులైన ముచ్చర్ల గంగాధరరావు, మల్లేశ్వరి జ్ఞాప కార్థం కుర్చీలను అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నండూరి సత్యవెంకటేశ్వరశర్మ, వేగిరెడ్డి పాపారావు, కొత్తూరి ఆంజనేయులు, గొట్టాపు ప్రవీణ్, ఆరేపల్లి సుబ్బారావు, ఉపసర్పంచ్ మజ్జి దీవెనకుమార్, పంచాయితీ కార్యదర్శి మాదు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

ఎమ్మెల్యే బోడె ప్రసాద్



పోరంకిలో డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, జనవరి 20 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం పోరంకి వాటర్ ప్లాంట్ రోడ్డులో రూ. 39లక్షల వ్యయ అంచనాతో నిర్మించ తలపెట్టిన డ్రైన్‌కు శంకుస్థాపన చేసి మాట్లాడారు. గత ఐదేళ్ల రాక్షస పాలనలో రాష్ట్రంలో ప్రజలకు అందుబాటులో లేకుండా పోయిన కనీస మౌలిక సదుపాయాలను వ్యయప్రయాసలకోర్చి సమకూరుస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లకు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లని వ్యాఖ్యానించారు. వందల కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని రోడ్లన్నింటికీ మరమ్మతులు, కొన్ని చోట్ల కొత్త రోడ్లు వేస్తున్నామని, ఇది చూసి కన్ను కుట్టిన వైసీపీ రాక్షస మూకలు కారుకూతలు కూస్తున్నాయని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అభివృద్ధి అంటే ఏంటో వైసీపీ మూకలకు చూపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన తాడిగడప అధ్యక్షులు తాతపూడి గణేష్, టీడీపీ సీనియర్ నాయకులు అనుమోలు ప్రభాకరరావు, సంగెపు రంగారావు, తుమ్మల రాంకుమార్, బోడె సురేంద్ర, నర్రాచంటి, శొంఠి శివరాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం

ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



డాక్టర్ శారమ్మతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం, జనవరి 20 (ఆంధ్రజ్యోతి) : ఆరోగ్యవంతమైన సమాజమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని వంద పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. సోమవారం స్థానిక ఆస్పత్రిని అకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో అందిస్తున్న వైద్యసేవలపై ఆరా తీశారు. రోగులతో మాట్లాడి యోగక్షేమాలు తెలుసుకోవటంతో పాటు వైద్య సేవలు ఎలా ఉన్నాయి? వైద్యులు, సిబ్బంది మీ పట్ల ఎలా ఉంటున్నారో అని వివరాలు తెలుసుకున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయంకు దగ్గరలో ఉన్న ఈ ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా చేయాలని ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించే అవకాశం ఉందన్నారు. అవసరమైన మరమ్మతులు, ఎలక్ట్రికల్ పనులను తక్షణమే చేయాలని ఆదేశించారు. కమిటీ సభ్యులు దేవినేని సులోచన, బుస్సే నాగప్రసాద్, ఆస్పత్రి ఇన్‌చార్జి డాక్టర్ శారమ్మ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాల పెంపుతోనే ఉద్యోగ అవకాశాలు

ఉంగుటూరు : బాపులపాడు మండలం మల్లవల్లి ఇండస్ట్రియల్ కారిడార్ (పారిశ్రామికవాడ)కు 420 పరిశ్రమలు వస్తున్నాయని, ఇప్పటికే 183 కంపెనీలు పరిశ్రమల స్థాపనకు స్థలాలు కేటాయించాలని ఏపీఐఐసీ అధికారులకు దరఖాస్తు చేసినట్లు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వెల్లడించారు. స్వర్ణభారత్ ట్రస్ట్ (విజయవాడ చాప్టర్)లో శిక్షణ పొందుతున్న యువతతో నిర్వహించిన ముఖాముఖిలో మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడుతో కలిసి పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి రూ.5లక్షల చెక్కును అందజేస్తున్న మంత్రి నాదెండ్ల

జనసేన నేత కైలే కుటుంబానికి చెక్కు అందజేత

గన్నవరం, జనవరి 20 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ముస్తాబాద గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు కైలే సతీష్ 2023 సెప్టెంబరులో ప్రమాదవశాత్తు మరణించాడు. జనసేన సభ్యత్వం ఉండటంతో ఆ కుటుంబానికి రూ.5లక్షలను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంజూరు చేశారు. సోమవారం ఆ కుటుంబానికి రూ.5లక్షల చెక్కును జనసేన పీఏసీ ఛైర్మన్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, సామినేని ఉదయభాను చేతుల మీదుగా అందజేసినట్లు జిల్లా జాయింట్ సెక్రటరీ చిమట రవివర్మ తెలిపారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు రూ.5లక్షలు ప్రమాద బీమా వర్తించేలా అధినేత చర్యలు తీసుకున్నారని తెలిపారు. నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్‌బాబు, పల్లి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నిడమానూరు వాసి మృతి

వన్‌టౌన్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి) : వారధి మీద ప్రయాణిస్తున్న నిడమానూరుకు చెందిన వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొనటంతో అతను అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం కృష్ణలంక పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిడమానూరులోని ఓ అపార్టుమెంట్‌లో యార్లగడ్డ విజయసాయి (60) భార్య, కుమారుడు, కుమార్తెతో ఉంటున్నాడు. ఇతను వడ్డేశ్వరంలోని కెఎల్ యూనివర్శిటీలో నిర్మాణపు పనుల విభాగంలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం విధులు ముగించుకుని వస్తున్న క్రమంలో వారధి వద్ద వెనక నుంచి వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా ప్రాంతానికి వెళ్లి పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అతని వద్ద లభించిన గుర్తింపు ఆధారాల ద్వారా బెంగుళూరులో ఉన్న కుటుంబ సభ్యులకు తెలియపరిచారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



హుందాయ్ క్రెటా ఎలక్ట్రిక్ కార్ మార్కెట్‌లోకి విడుదల చేసిన ఎ.పవన్‌కుమార్, మనోజ్‌కుమార్ గ్రోవర్, గోపయ్య, ధీరజ్

మార్కెట్‌లోకి హుందాయ్ క్రెటా ఎలక్ట్రిక్ కార్

భారతీనగర్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): విజయవాడ రూరల్ రామవరప్పాడులోని సాయి స్వర్ణ హుందాయ్ క్రొత్తక్రెటా ఎలక్ట్రిక్ కారుని సోమవారం ఐసీఐసీఐ బ్యాంక్ కార్ లోన్స్ ఆర్ఎస్ఎం ఎ.పవన్‌కుమార్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ మనోజ్‌కుమార్ గ్రోవర్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ గోపయ్య, హెచ్ఎంఐఎల్ టీఎస్ఎం ధీరజ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాయి స్వర్ణ జనరల్ మేనేజర్ భగత్‌సింగ్ మాట్లాడుతూ నూతన క్రెటా ఎలక్ట్రిక్ కారులో 42కేడబ్ల్యూహెచ్, 51.4 కేడబ్ల్యూహెచ్ గల సమర్థమైన బ్యాటరీ, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, భద్రత సౌకర్యాలు ఆకర్షణీయమైనవని అన్నారు. ఇందులో 17ఇంచ్ ఏరో అల్లాయ్ వీల్స్, లెవెల్- 2అడాస, అడ్వాన్స్ డ్రైవర్ అసిస్టెంట్ సిస్టమ్, 70ప్లెస్ స్టాండడ్ సేఫ్టీ ఫ్యూచర్స్, కోల్డ్ స్టోరేజ్‌తో ఫ్రంట్ ఆర్మ్‌రెస్ట్, డ్రైవర్, ప్యాసింజర్ 8వే పవర్ సీట్, వాయిస్ ఎనేబుల్ స్మార్ట్ పనోరమిక్ సన్‌రూఫ్ ఆకర్షణీయమైన మోనోటోన్ డ్యూయల్‌టోన్ రంగులలో లభిస్తుందని అన్నారు. ఈ క్రెటా ఎలక్ట్రిక్ కారు రూ.17,99,000 నుంచి లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినియోగదారులు, షోరూం సిబ్బంది, ఫైనాన్స్ టీం పాల్గొన్నారు.



ఏపీ రీసర్వే ప్రాజెక్టు ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్డీవో షారోన్

భూ యజమాని సమక్షంలోనే హద్దులు

ఉయ్యూరు ఆర్డీవో హేలా షారోన్

పెనమలూరు, జనవరి 20 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో జరుగుతున్న భూముల రీసర్వే కార్యక్రమం సంబంధిత భూ యజమాని సమక్షంలోనే జరుగుతుందని ఉయ్యూరు ఆర్డీవో హెలా షారోన్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పెదపులిపాకలో భూముల రీసర్వేపై ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్టు కార్యక్రమాన్ని ప్రారంభించి గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామ సర్పంచి గుంటూరు శ్రీనివాసచౌదరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్డీవో మాట్లాడుతూ, గ్రామ రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు. తహశీల్దార్ గోపాలకృష్ణ మాట్లాడుతూ, పెదపులిపాక గ్రామంలో రీసర్వే నిమిత్తం ఆరు బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ సర్వే అధికారి శివరాంప్రసాద్, డీటీ అరుణ్, మండల సర్వేయరు శివరామకృష్ణ, ఆర్ఐ భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరు : ప్రభుత్వం ప్రారంభించిన భూముల రీ సర్వే కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని ఉయ్యూరు ఆర్డీవో హేలా షారోన్ అన్నారు. జబర్లపూడిలో సోమవారం రీ సర్వే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామసభ నిర్వహించి భూ యజమానుల సందేహాలు నివృత్తి చేశారు. రీ సర్వే చేసే సమయంలో భూ యజమాని తప్పనిసరిగా హాజరుకావాలని, యజమాని అందుబాటులో లేని పక్షంలో లిఖిత పూర్వకంగా లేఖతో మరొకరిని సర్దుబాటు చేస్తే వారి సమక్షంలో సర్వేయర్ సర్వే చేసి హద్దులు చూపిస్తారని పేర్కొన్నారు. తహసీల్దార్ సురేశ్‌కుమార్, సర్పంచ్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకే..

పలు గ్రామాల్లో పశువైద్య శిబిరాలు ప్రారంభం



బొమ్ములూరులో వైద్యశిబిరం

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జనవరి 20 : పాడిపరిశ్రమను ప్రోత్సహించేందుకు పశువైద్యశిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కాటూరు విజయభాస్కర్ అన్నారు. బొమ్ములూరులో పశుసం వర్ధకశాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరాన్ని వెటర్నరీ సర్జన్ డాక్టర్ రేవతితో కలిసి ఆయన ప్రారంభించారు. **కంకిపాడు :** మండలంలోని ఉప్పలూరు గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన పశు వైద్యశిబిరాన్ని సర్పంచ్ లాం సోనియా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లాం పార్వతి, పశు వైద్యాధికారి డాక్టర్ మాధవరావు తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** గండిగుంట పశువైద్యశాలలో పశు వైద్య శిబిరాన్ని పశుసం వర్ధక శాఖ అధికారి నరసింహలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ ఎం రాజశేఖర్, గండిగుంట పశువైద్య అధికారి కె.శ్రీకాంత్, ఎం శ్రీనివాసరావు, పద్మావతి పాల్గొన్నారు. **ఉంగుటూరు :** మండలంలోని జంధ్యాలవారి కండ్రిక, ఆనందపురం గ్రామాల్లో ఉచిత పశువైద్యశిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందుపల్లి, ఆత్కూరు పశువైద్యాధికారులు డాక్టర్ జి.సుధీర్‌బాబు, డాక్టర్ ఎన్.నాగార్జున పాల్గొని పశువులను పరీక్షించారు.

లిడ్‌క్యాప్ ఛైర్మన్ మాణిక్యాలరావుకు సత్కారం



మాణిక్యాలరావు దంపతులను సత్కరిస్తున్న కేవీఆర్ కిషోర్

గన్నవరం, జనవరి 20 (ఆంధ్రజ్యోతి) : ఏపీ లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, భారతి దంపతులను కేవీఆర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి కేవీఆర్ కిషోర్ ఆధ్వర్యంలో సోమవారం దుశ్శాలువ, పూలబొకే అందజేసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పిల్లి మాణిక్యాలరావు, భారతి దంపతుల చిత్రపటాన్ని బహూకరించారు. భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత పదవులను అభినందించాలని కేవీఆర్ కిషోర్ ఆకాంక్షించారు. ముల్లంగి జాను, ఎన్.రమేష్, మహ్మద్ ఆలీ, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

సృజనకు జీవం

రాజసం, దర్పం, సౌందర్యం వాటి సొంతం





కొండపల్లి కళారూపాల సొగసు చూడతరమా!

కంటికి ఆనందం.. మనసుకు ఆహ్లాదం కలిగించే సౌందర్యం ఆ బొమ్మల సొంతం. చెక్క, ప్రకృతి సిద్ధమైన రంగులు, సాటిలేని సృజనాత్మకతే వాటి తయారీకి ముడి సరుకు. సహజత్వానికి, రాజసానికి, దర్పానికి ప్రతీకగా నిలుస్తూ శతాబ్దాలుగా తెలుగు సంస్కృతికి అద్దం పడుతున్నాయి. 400 ఏళ్ల చరిత్ర కలిగి అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ నానాటికీ వన్నెలద్దుకుంటూ ఖండాంతరాల దాటిన కొండపల్లి బొమ్మల కథ ఇది. చూసేందుకు బొమ్మలే కానీ వీటిలో జీవత్వం ఉట్టిపడుతుంది. రాజసానికి చిహ్నంగా.. ప్రముఖుల దర్పానికి నిదర్శనంగా వెలుగొందుతున్న ఈ కొయ్యబొమ్మలు నేటికీ కష్టాల సుడి గుండం నుంచి బయటపడలేదు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర దేశాల్లోనూ కొండపల్లి బొమ్మలు కొలువుంటున్నాయి. పురాణాణేతిహాసాలతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు కొండపల్లి బొమ్మల్లో ఉట్టి పడుతుంది. ఇంతటి ఘన ఖ్యాతి కొండపల్లి బొమ్మల సొంతం. మార్కెట్లో ఎన్నో రకాల బొమ్మలు వచ్చిన కొండపల్లి బొమ్మలకు ఉన్న డిమాండే వేరు. అందుకే తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల్లోను వీటికి మంచి గిరాకీ. మన దేశం, మన రాష్ట్రం, మన ప్రాంతం అన్న భావన ముందు ఏ బొమ్మకు ఇవ్వని ప్రాధాన్యత కొండపల్లి బొమ్మకే ఇస్తుంటారు. అందుకు తగినట్టే ఆ బొమ్మలుంటాయి. దేశ ప్రముఖులు వచ్చినా, ప్రజా ప్రతినిధులు వచ్చినా కొండపల్లి బొమ్మలు ఇచ్చి మర్యాదను చాటుకుంటుంటారు.

- ఇబ్రహీంపట్నం-ఆంధ్రజ్యోతి

- హస్తకళా రంగంలో అందెవేసిన చేయి ఈ కళాకారులది
- తెల్లపొనికి కలప కొరత తీర్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు
- పడుతూ.. లేస్తూ.. ముందుకు సాగుతున్న బొమ్మల పరిశ్రమ
- ఖిల్లాకు తీగెల వంతెన వస్తే మరింత మార్కెటింగ్‌కు అవకాశం

కలప కొరత తీర్చాలి



షేక్ మొహమ్మద్, ముస్కాన్ టాయ్స్ యజమాని

బొమ్మలపై ఎంతో ఆసక్తితో పాట రాసి పాడించి యూట్యూబ్‌లో పెట్టించా. ఎక్కువగా బొమ్మల ప్రదర్శనలు ఎక్కువగా జరగాలి. బొమ్మల తయారీకి కలప కొరతగా ఉంది. ఖర్చులు పెరిగాయి. ప్రభుత్వం రాయితీలిచ్చి ఆదుకోవాలి. పాలకులు, అధికారులు ప్రోత్సాహకాలిస్తే మంచి బొమ్మలు అందిస్తాం.

ప్రభుత్వ శిక్షణ

నంచర్ల ఏసుబాబు, కొండపల్లి స్ఫూర్తి బొమ్మల వర్కర్స్ సంఘం అధ్యక్షుడు

హస్త కళాకారులకు వృత్తి నైపుణ్యం పెంపొందించుకునేందుకు ప్రభుత్వం శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తోంది. దేశంలోని ముఖ్య నగరాల్లో కొండపల్లి బొమ్మలకు మార్కెటింగ్ ఎ ాకర్యం ఉంది. స్థానికంగా షోరూం కూడా ఉంటే విక్రయాలు మరిన్ని పెరిగే అవకాశం ఉంది.

కొండపల్లి బొమ్మల చరిత్ర

15వ శతాబ్దం నాటి విజయనగరం, చంద్రగిరి శాసనాల్లోను కొండపల్లి బొమ్మల ప్రస్తావన ఉంది. రెడ్డిరాజుల నాటి ఘనమైన చరిత్రకు కొండపల్లి బొమ్మలు సాక్షిభూతాలు నిలిచాయి. 6 శతాబ్దాల క్రితమే ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి మున్సిపాలిటీలోని కొండపల్లి అటవీ ప్రాంతంలో పురుడు పోసకున్న ఈ బొమ్మలు కొండపల్లి రిజర్వు ఫారెస్టులో లభించే తెల్లపొనికి చెట్టుతో తయారైనట్టు చారిత్రక ఆధారాలు తేటతెల్లన చేస్తున్నాయి.

పడుతూ లేస్తూ నిలదొక్కుకున్న కళ

స్వర్గీయ ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఇక్కడి హస్త కళాకారులకు పక్కా గృహాలు నిర్మించి ఇస్తే, 2014లో టీడీపీ హయాంలోనే మంచి ప్రోత్సాహకాలు లభించాయి. నాటి ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) రూ.90.50 లక్షలతో హస్తకళాకారుల కోసం నాలుగు వంతెనల సెంటర్ నుంచి ఖిల్లా రోడ్డు సెంటర్‌కు వెళ్లేమార్గంలో కొండపల్లి బొమ్మల తయారీ, విక్రయభవన సముదాయాన్ని నిర్మింపజేసి ప్రారంభించారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో వీరికెలాంటి ప్రోత్సాహకాలను అందించలేదు. మళ్లీ 2024లో ఏర్పడిన కూటమి ప్రభుత్వం కొండపల్లి బొమ్మల తయారీదారులకు మంచి ప్రోత్సహకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటోంది.



వేధిస్తున్న కలప కొరత

కొండపల్లి, జి.కొండూరు, గంగినేనిపాలెం, మూలపాడు వరకు విస్తరించి ఉన్న కొండపల్లి రిజర్వు ఫారెస్టులో లభించే తెల్లపొనికి చెట్టుతో కొండపల్లి బొమ్మలు తయారవుతుంటాయి. కొండపల్లి, గంగినేనిపాలెం, జి.కొండూరు తదితర ప్రాంతాల్లో మాత్రమే ఈ చెట్లు అధికంగా లభిస్తాయి. కేవలం అటవీ, కొండ ప్రాంతంలోనే పెరిగే గుణమున్న ఈ చెట్ల కాయలు మంచి సువాసనతో పాటు రుచిగా ఉం డటంతో అడవుల్లో నేలపై పడిన వెంటనే వన్య ప్రాణులకు ఆహారంగా మారిపోతున్నాయి. అంతేకాక ఎన్టీటీపీఎస్‌తో పాటు మరికొన్ని కంపెనీల నుంచి వెలువడుతున్న కాలుష్యం, అక్కడ జరిగే మైనింగ్ వల్ల తెల్లపొనికి చెట్లు అంతరించుకుపోయేందుకు కారణమని విజయవాడకు చెందిన ఓ కళాశాల అధ్యాపకుల అధ్యాయనంలో వెలుగు చూసింది.

తెల్లపొనికి రీ ప్లాంటేషన్ సాధ్యమేనా..?

రోజురోజుకు అంతరించిపోతున్న తెల్లపొనికి చెట్ల రీ ప్లాంటేషన్ సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటీవల కొండపల్లి బొమ్మలను పరిశీలించేందుకు వెళ్లిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఫారెస్టు, రెవెన్యూ, ఉద్యానశాఖలతో ఒక సంయుక్త కమిటీ వేసి తెల్లపొనిక చెట్ల పెంపకంపై అధ్యయనం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇది కనుక కార్యరూపం దాల్చితే తెల్లపొనికి కలప కొరత తీరుతుందని కళాకారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఒకప్పుడు ఏనుగు అంబారీ.. ఇప్పుడు డాన్సింగ్ డాల్



తొలినాళ్లల్లో కొండపల్లి బొమ్మ బ్రాండ్‌గా ఏనుగు అంబారీ ఉండేది. ఇప్పుడు ఆ స్థానాన్ని డాన్సింగ్ డాల్ కైవసం చేసుకుందని కళాకారులు అంటున్నారు. బొమ్మల్లో ప్రత్యేక ఆకర్షణగా ఫ్లూటు వాయిస్తున్న కృష్ణుడు బొమ్మ నిలుస్తుంది. ఇక వరి కంకులతో గుమ్మానికి అలంకరించుకునే బొమ్మతోపాటు అష్టలక్ష్మి సెట్, రామ పట్టాభిషేకం, వెన్న కృష్ణ, గ్రామీణ వృత్తి పనివారు, రథం, ఎండ్ల బండి, పలు రకాల జంతువులు, పక్షులు, చిన్నారుల ఆట వస్తువులు, కీ చైన్స్, గాజులు, గృహోపకరణాలు, పెళ్లి కొడుకు, పెళ్లి కూతురు, పోపుల డబ్బా, రోకలి సెట్ వంటి బొమ్మలతో కలిపి మొత్తం 60 రకాల బొమ్మలను కళాకారులు తయారు చేస్తున్నారు.

కొండపల్లి బొమ్మపై పాట

ఇంతటి ఘన చరిత్ర కలిగిన కొండపల్లి బొమ్మకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు బొమ్మల ముస్కాన్ టాయ్స్ సమర్పణలో కళాకారుడు, బొమ్మల విక్రయదారుడు షేక్ మొహమ్మద్ ఓ అద్భుతమైన పాటను రచించారు. బొమ్మ తయారీ విధానం, విశిష్టతను పాటలో తెలిపాడు. షేక్ మీరావళి సంగీతంతో పాటు స్వరకల్పన చేశాడు. "కొండపల్లి కొయ్యతో చేసిన బొమ్మరా ఇది. తెల్లపొనిక చెట్టుతో చెక్కిన బొమ్మరా ఇది. చేనేత చేతితో చెక్కిన బొమ్మరా ఇది. కృష్ణమ్మ నీళ్లతో రూపు దాల్చిన బొమ్మరా ఇది. అంటూ సాగే పాటను యూట్యూబ్‌లో వినవచ్చని చెబుతున్నాడు.



కళ్లు తిప్పుకోలేని అందం

విజయవాడ లాంటి మహా నగరాల్లో డ్వాక్రా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించిన కొండపల్లి బొమ్మలను చూసిన వీక్షకులు కళ్లు తిప్పుకోలేకపోయారు. ఒక్క విజయవాడ నగరంలోనే కాక రాష్ట్రంలోని అన్ని ముఖ్య పట్టణాల్లో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని కళాకారులు కోరుతున్నారు. దీనివల్ల బొమ్మల విక్రయాలు బాగా పెరుగుతాయనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు.






దుర్గగుడిలో పరిశుభ్రంగా ఉన్న వివిధ ప్రదేశాలు.

దుర్గగుడిలో పారిశుధ్యానికి జై

వన్‌టౌన్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): ఎక్కడ పరిశుభ్రత ఉంటుందో అక్కడ మనస్సు వికసిస్తుందని లక్ష్మీదేవి విరాజిల్లుతుందని నమ్మిక. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌కు పిలుపు నిచ్చింది. మొదటిసారిగా ఈనెల 18న 3వ శనివారాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛతా దివస్ నిర్వహించి ఎక్కడికక్కడ చెత్తను తొలగించేందుకు చర్యలు చేపట్టారు. కార్యాలయాల్లో చెత్తను పూర్తిగా తొలగించాలంటూ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో దేవాలయాల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. దుర్గగుడి ప్రాంగణంతోపాటు మెట్లమార్గాలు, కారిడార్లు, భక్తుల నడక మార్గాలు, క్యూలు, ఆలయ ప్రాంగణం, అన్ని ప్రాంతాల్లోనూ ప్రత్యేక శ్రద్ధతో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిచ్చారు. ఆలయ ప్రాంగణాలు, పరిశుభ్రంగా ఉంటే భక్తులు కూడా జై కొడతారన్న కారణంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అధికారులు, ఈవో రామచంద్ర మోహన్ ఆధ్వర్యంలో ఆలయం మొత్తాన్ని పరిశుభ్రం చేశారు. కొండ పైన, దిగువన కనకదుర్గానగర్, ఘాట్ రోడ్డు, దుర్గాఘాట్, తదితర ప్రాంతాల్లో సంబంధిత విభాగాల అధికారులు పారిశుధ్యంపై నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. దీంతో ఆలయం ప్రాంగణం పరిశుభ్రంగా ఉండటంతో భక్తులు కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటున్నారు.



నిపుణులతో మాట్లాడుతున్న సీఆర్‌డీఏ అధికారులు

ఎడ్జ్ అఫెక్స్ సర్టిఫికేషన్‌పై సమావేశం

వన్‌టౌన్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): గవర్నర్‌పేటలోని రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీ సీఆర్‌డీఏ) కార్యాలయంలో సోమవారం సీఆర్‌డీఏ అధికారులు ఎడ్జ్ అఫెక్స్ సర్టిఫికేషన్ గురించి నిపుణులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎడ్జ్ అఫెక్స్ సాఫ్ట్‌వేర్ ఉపయోగాలు, ప్రయోజనాలు ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రాజెక్టులో సుస్థిరమైన డిజైన్లను మెరుగుపరచటానికి ఈ సాఫ్ట్‌వేర్ ఎలా ఉపయోగపడుతుందో అధికారులకు వివరించారు. ఈ సెషన్‌లో ఐఎఫ్‌సీ ఎడ్జ్ అఫెక్స్ సర్టిఫికేషన్ గురించి వివరించారు. అమరావతి గ్రీన్ సిటీ యాక్షన్ ప్లాన్‌లను రూపకల్పనపై అధికారులతో చర్చించారు. సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ డి.సూర్య సాయి ప్రవీణ్ చంద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీఆర్‌డీఏ గ్రూప్ డైరెక్టర్, చీఫ్ ఇంజనీర్ ఆర్.గోపాలకృష్ణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

హెల్మెట్ లేని డ్రైవింగ్ క్షమించరాని నేరం

కృష్ణలంక, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపడం క్షమించరాని నేరమని చిన్న నిర్లక్ష్యానికి నిండు ప్రాణాన్ని బలిచేసుకోవద్దని ఉప రవాణా కమిషనర్ ఎ.మోహన్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని డీటీసీ మోహన్, రవాణా శాఖ అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డీటీసీ మోహన్ మాట్లాడుతూ రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రమాదాలను నివారించేందుకు 36వ రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. బైక్ హెల్మెట్ ర్యాలీలో ఆర్టీవో కె.వెంకటేశ్వరరావు, మోటారు వాహన తనిఖీ అధికారులు శివరాం గౌడ్, ఉదయ్, శివప్రసాద్, రవాణా ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు ఎం.రాజుబాబు, సిబ్బంది, వాహన డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పిల్లలకు ఆధార్‌కార్డులు

వన్‌టౌన్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): రా ష్ట్రంలో పిల్లలకు ఆధార్ కార్డులను జారీ చే యటానికి ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. రాష్ట్రంలో 11.65 లక్షల మందికి పైగా చిన్నారులకు ఆధార్ కార్డులు లేవని గుర్తించారు. దీంతో మంగళవారం నుంచి అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆధార్ కార్డుల జారీకి ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయనున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో నిర్వహించటానికి అధికారులు సిద్ధమయ్యారు.



మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ, చిత్రంలో సీపీ రాజశేఖరబాబు తదితరులు

జాతి సమైక్యత చాటిచెప్పేలా వేడుకలు

- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు

కృష్ణలంక, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): జాతీయ సమైక్యత చాటిచెప్పేలా గణతంత్ర వేడుకలను నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు తెలిపారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న 76వ గణతంత్ర వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను సోమవారం కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ సమైక్యత ఉట్టిపడేలా వేడుకలకు ఏర్పాట్లు పూర్తిచేసి పరేడ్‌కు సిద్ధంగా ఉంచాలన్నారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ పతాకావిష్కరణ చేస్తారన్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులు, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమెల్సీలు, వివిధ కార్పొరేషన్‌ల చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొనే ఈ వేడుకలకు తగిన ఏర్పాట్లను ముందుగానే పూర్తిచేసి సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రధాన వేదిక, వీవీఐపీ, వీఐపీ గ్యాలరీలలో ప్రొటోకాల్ అనుసరించి సిటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. తాగునీటి సౌకర్యం కల్పించాలని, ఎప్పటికప్పుడు ప్రాంగణాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వీఎంసీ అధికారులకు సూచించారు. వేడుకల్లో పాల్గొనే కంటెంజెంట్ విభాగాల ప్రదర్శనలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రగతిని చాటేలా వివిధ శాఖల అలంకృత శకటాలను ముందుగానే సిద్ధం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని, వైద్య ఆరోగ్య సిబ్బందితో మెడికల్ క్యాంపును, అంబులెన్సులను సిద్ధంగా ఉంచాలన్నారు. నగర పోలీసు కమిషనర్ పి.రాజశేఖర బాబు మాట్లాడుతూ వేడుకల్లో పాల్గొనేందుకు విచ్చేసే వీఐపీ వాహనాలకు ప్రత్యేక ప్రాక్సిమేట్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ఎప్పటికప్పుడు వేడుకల రిహార్సల్స్ నిర్వహించి ఫుల్ డ్రస్ రిహార్సల్స్‌తో పరేడ్‌ను సిద్ధంగా ఉంచాలన్నారు. వీవీఐపీ, వీఐపీలు ఇతర ప్రజాప్రతినిధులకు కేటాయించిన ప్రత్యేక సీట్లలో ఆసీనులయ్యేలా మార్గదర్శకాలను ఏర్పాటు చేయాలన్నారు. ఏర్పాట్ల పరిశీలనలో డీసీపీ గౌతమిషాలీ, ఆర్‌డీవో చైతన్య, సీఎం భద్రతాధికారులు, రాజ్‌భవన్ అధికారులు, పోలీసు, ఆర్అండ్‌బీ, ఐఅండ్‌పీఆర్, రెవెన్యూ, ఆర్‌డబ్ల్యుఎస్, విద్యా, వైద్య శాఖల అధికారులు పాల్గొన్నారు.

యువతరం చేతుల్లోనే దేశ భవిష్యత్తు

- మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు



మాట్లాడుతున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య

ఉంగుటూరు, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): దేశ భవిష్యత్తు యువతరం చేతుల్లో ఉందని, మన సంస్కృతి, సంప్రదాయాలు, భాష, కుటుంబ విలువలను కాపాడుకుని ముందు తరాలకు సగర్వంగా అందజేయాలన్నదే నా ఆకాంక్ష అని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు యువతకు సూచించారు. కృష్ణాజిల్లా, ఉంగుటూరుమండలం, ఆతుకూరు స్వర్ణభారత్ ట్రస్ట్ (విజయవాడ చాప్టర్)లో వివిధ ట్రేడుల్లో నైపుణ్య శిక్షణ పొందుతున్న యువతతో సోమవారం ఏర్పాటుచేసిన ముఖాముఖి (మాటామంతీ)లో ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి వెంకయ్యనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబవ్యవస్థ ప్రాముఖ్యత, విలువల గురించి యువతకు అవగాహన కల్పించారు. ఇటీవల దేశంలో కుటుంబ వ్యవస్థ బీటలు వారుతోందన్న వార్తలు ఒకింత ఆందోళన కలిగిస్తున్నాయని, విచ్చలవిడిగా పెరుగుతున్న సెల్‌ఫోన్ సంస్కృతి, సామాజిక మాధ్యమాలు కుటుంబ విలువలకు అడ్డంకులుగా మారుతున్నాయన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే త్వరలోనే కుటుంబ వ్యవస్థే కాదు, మానవసంబంధాలు కూడా తెగిపోతాయనడంలో అతిశయోక్తి లేదన్నారు. ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.పరదేశి. వివిధ శిక్షణా సంస్థల డైరెక్టర్లు, ఇన్‌చార్జులు, ఫ్యాకల్టీలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాగిత ఎదుట జనసేన నేత ఆత్మహత్యాయత్నం

మచిలీపట్నం, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గం గూడూరు మండల జనసేన కార్యదర్శి శీరం సంతోష్ సోమవారం పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రపసాద్ ఎదుట పురుగుమందుతాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. గూడూరు మండల జనసేన కార్యదర్శి సంతోష్‌కు, గూడూరు మండల టీడీపీ అధ్యక్షుడు పోతన స్వామికి గతేడాది అక్టోబరులో వాగ్వాదం జరిగింది. దీంతో సంతోష్‌ను పోతన స్వామి, దుర్భలాడుకున్నారు. అప్పట్లో జనసేన నేతలు జనసేన అధిష్టానానికి. రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. ఇరుపార్టీల నేతలు సామరస్య వాతావరణంలో సమస్యను పరిష్కరిస్తామని తొందరపడవద్దని అప్పట్లో చెప్పారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ కంకటావలో రహదారి ప్రారంభోత్సవానికి సోమవారం వచ్చారు. ఈ సమయంలో సంతోష్ ఎమ్మెల్యేకారుకు అడ్డుపడి, కూటమి ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవడం లేదని, టీడీపీ మండలాధ్యక్షుడు తనను దూషించినా పట్టించుకోలేదని చెప్పాడు. మీ సమస్యపై తప్పక మాట్లాడుతానని ఎమ్మెల్యే చెప్పి వెళుతుండగా కారుకు అడ్డుపడిన సంతోష్ అప్పటికే సిద్ధంగా ఉంచుకున్న పురుగుమందును తాగాడు. పోలీసులు సంతోష్ నుంచి పురుగుమందు డబ్బాను లాక్కుని స్థానికుల సాయంతో హుటాహుటిన మచిలీపట్నం సర్వజన ఆసుపత్రికి తరలించారు. సంతోష్ ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై స్పందించిన పోతనస్వామి మా ఇరువురికి ఉన్న వ్యక్తిగత విభేదాలతోనే సంతోష్ పురుగుమందు తాగాడని, పార్టీకి, ఈ ఘటనకు సంబంధం లేదని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.



జాతీయ పోటీల లోగోను ఆవిష్కరిస్తున్న డీఆర్వో లక్ష్మి నరసింహారావు

జాతీయపోటీల విజయవంతానికి కృషి

- జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీనరసింహారావు

లబ్బీపేట, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, ఎన్టీఆర్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సంయుక్తంగా నగరంలో నిర్వహిస్తున్న 68వ అండర్-14 బాలబాలికల స్కూల్ గేమ్స్ జాతీయ సెపక్ తక్ర పోటీలు విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.లక్ష్మి నరసింహారావు కోరారు. సోమవారం పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జాతీయ సెపక్ తక్ర పోటీల నిర్వహణ కమిటీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోటీలు పటమటలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఈ నెల 24 నుంచి 27 వరకు జరుగుతాయని, పోటీల్లో పాల్గొనే బాలబాలికలతో తల్లిదండ్రుల్లా మెలగాలని సూచించారు. అనంతరం రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శి జి.భానుమూర్తి రాజు మాట్లాడుతూ ఈ జాతీయ పోటీల్లో 15 రాష్ట్రాల బాల బాలికల జట్లకు, స్థానిక హోటల్స్‌లో ఉచిత బస ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోటీలను కలెక్టర్ లక్ష్మీశ, ఎంపీ కేశినేని చిన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. జిల్లా కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ పోటీలకు 4 కోర్టులను ఏర్పాటు చేస్తున్నామని, అందులో రెండు ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రోజు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు తిరిగి సాయంత్రం 4 నుంచి 10 గంటల వరకు పోటీలు జరుగుతాయన్నారు. అనంతరం జాతీయ పోటీల లోగోను ఆవిష్కరించారు. రాష్ట్ర స్కూల్ గేమ్స్ సంయుక్త కార్యదర్శి కె.వి.రాధాకృష్ణ. ఎ.పి.రాజు. పోటీల కార్య నిర్వహణ కార్యదర్శి ఎస్.రమేష్, వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చందర్లపాడు మండలంలోని గుడిమెట్ల గ్రామంలో సోమవారం ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీనివాస్ సందడి చేశారు. హీరో బాలకృష్ణతో త్వరలో తీయబోయే అఖండ-2 చిత్రం కోసం లొకేషన్లను పరిశీంచారు.

మనస్తాపంతో ఉరేసుకున్న యువకుడు

విద్యాధరపురం, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): భవానీపురం పోలీసు స్టేషన్ పరిధిలోని ఊర్మిళానగర్‌కు చెందిన షేక్ బాజీ షరీఫ్ (26) తనకు ఒక కేసులో కోర్టులో శిక్ష పడుతుందేమోన న్న మనస్తాపంతో ఉరేసుకుని మృతిచెందిన ఘటన చోటు చేసుకుంది. అతడి తల్లి షేక్ ఆదాంబీ పోలీసులకిచ్చిన ఫిర్యాదు మేరకు ఆమె భర్త 21 ఏళ్ల క్రితం చనిపోయాడు. అమ్మాయికి వివాహం కాగా, కుమారుడు షేక్ బాజీ షరీఫ్ ఆ టోనగర్‌లో రోజువారీ కూలీ పనులు చేస్తుంటాడు. ఈ క్రమంలో 2018లో అతడిపై ఒక మహిళ తన వెంట పడ్డాడని, మనస్తాపంతో చనిపోవటంతో భవానీపురం పోలీసు స్టేషన్‌లో షరీఫ్‌పై కేసు నమోదైంది. పోలీసులు విచారణ చేపట్టి అతడిని నిందితుడిగా పేర్కొంటూ కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. తనకు కోర్టులో శిక్ష పడుతుందేమోనని, మనస్తాపం చెందేవాడు. కాగా, సోమవారం ఉదయం 10.30 గంటలకు ఆదాంబీ ఐరన్ యార్డులో పనికి వెళ్లింది. ఒంట్లో దడగా ఉండటంతో మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంటికొచ్చి చూడగా షరీఫ్ ఉరికి వేలాడుతూ కనిపించాడు. వెంటనే తన తమ్ముడు సిద్ధయ్యకు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వగా బంధువులతో పాటు సిద్ధయ్య సంఘటన స్థలానికి చేరుకున్నారు. కోర్టులో శిక్ష పడుతుందేమోనన్న అనుమానంతోనే ఉరేసుకున్నట్టు ఆదాంబీ పోలీసులకు తెలిపింది.

25, 26న సిద్ధాంత పండిత సభ

వన్‌టౌన్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): కంచి కామకోటి పీఠం జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతీ ఆదేశానుసారం ఈనెల 25, 26న కొలనుకొండలోని కంచి కామకోటిలో సిద్ధాంత పండిత సభ నిర్వహిస్తున్నట్టు కంచి కామకోటి సర్వజ్ఞపీఠ ఆస్థాన సిద్ధాంతి విజయ సుబ్రహ్మణ్య సిద్ధాంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలో ప్రధానంగా ఉత్తరాయణ ఆరంభ నిరూపణం అనే అంశంపై చర్చ జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, ముంబయి తదితర రాష్ట్రాల నుంచి కొందరు ప్రత్యక్షంగాను, మరికొందరు ఆన్‌లైన్‌లో పాల్గొంటారన్నారు. జ్యోతిష్య ఖగోళ పరిశోధనలపై ఆసక్తి కలిగిన పండితులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కోర్టుకు హాజరైన అమరావతి రైతులు

విజయవాడ, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి కోసం అలుపెరగని పోరాటం చేసిన రైతులు విజయవాడలోని మూడో ఏసీజే కోర్టుకు సోమవారం హాజరయ్యారు. వైసీపీ ప్రభుత్వంలో 2020లో చెల్లించాల్సిన కౌలును చెల్లించకపోవడంతో సుమారుగా 100 మంది అమరావతి రైతులు గవర్నరుపేటలోని సీఆర్డీఏ కార్యాలయాన్ని 2021లో ముట్టడించా రు. దీనిపై గవర్నరుపేట పోలీసులు 45 మందిపై కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణకు వారు కోర్టుకు హాజరయ్యారు. తదుపరి విచారణను కోర్టు వచ్చే నెల 14వ తేదీకి వాయిదా వేసింది.

ఆరోగ్యవంతమైన సమాజమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

గన్నవరం, జనవరి 20 (ఆంధ్రజ్యోతి) : ఆరోగ్యవంతమైన సమాజమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని వంద పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. సోమవారం స్థానిక ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి లో అందిస్తున్న వైద్యసేవలపై ఆరా తీశారు. రోగులతో మాట్లాడి యోగక్షేమాలు తెలుసుకోవటంతో పాటు వైద్య సేవలు ఎలా ఉన్నాయి? వైద్యులు, సిబ్బంది మీ పట్ల ఎలా ఉంటున్నారో అని వివరాలు తెలుసుకు న్నారు. అంతర్జాతీయ విమానాశ్రయంకు దగ్గరలో ఉన్న ఈ ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా చేయా లని ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించే అవకాశం ఉందన్నారు.



మంటాడ రెడ్డిపాలెం సమీపాన రోడ్డుపక్కన చెత్తకు నిప్పు పెట్టగా వస్తున్న పొగ

చెత్తకుప్పలకు నిప్పు!

● ఆ ప్రాంతమంతా కమ్ముకుంటున్న పొగ

పమిడిముక్కల, జనవరి 20(ఆంధ్రజ్యోతి): మంటాడ-లంకపల్లి ఆర్‌అండ్ బీ రోడ్డులో తాడంకి, మంటాడ పరిధిలో పేరుకుపోయిన చెత్త కుప్పలకు నిప్పు పెట్టడంతో ఆప్రాంతమంతా పొగ అలుముకుంటోంది. దీంతో వాహనాలు నడిపేవారికి ఇబ్బంది కలుగుతోంది. మంటాడ సెంటర్ సమీపం నుంచి రెడ్డిపాలెం వరకు రోడ్డుపక్కన చెత్తకుప్పలు పేరుకుపోయాయి. వాటిని తొలగించకుండా పంచాయతీ సిబ్బంది తగ లబెడుతున్నారు. స్వచ్ఛ ఆంధ్ర సాధనకు చెత్తనుంచి సంపద తయారు చేయాలని, గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలని ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం చేపడుతుంటే చెత్త తొలగించకుండా నిప్పుపెట్టి పొగ కమ్ముకునేలా చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



వడ్లమన్నాడు దళితవాడలో అగ్నిప్రమాద బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉంటా

● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడ్లవల్లేరు, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): వడ్లమన్నాడు దళితవాడలో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ధైర్యం చెప్పారు. సోమవారం బాధితులను ఆయన పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి, కలెక్టర్ బాలాజీతో ఫోన్‌లో మాట్లాడి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సాయం వెంటనే అందేలా చూడాలని కోరారు. బాధితులకు నిత్యావసర సరుకులు, ఆర్థిక సాయం అందించారు. సర్పంచ్ కటికల జ్యోతి, ఉపసర్పంచ్ గరికపాటి రాంబాబు, కొడాలి రామరాజు, పెన్నేరు రమేష్, డీసీ చైర్మన్ మల్లిపెద్ది సుబ్రహ్మణ్యేశ్వరచౌదరి, తహసీల్దార్ లోకరాజు, ఎంపీడీవో విజయసారథి పాల్గొన్నారు.

గుడివాడ డీఎస్పీగా ధీరజ్ బాధ్యతల స్వీకరణ



గుడివాడ, జనవరి 20(ఆంధ్రజ్యోతి): గుడివాడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా వి.ధీరజ్‌వినీల్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం రాజేంద్రనగర్‌లోని డీఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ధీరజ్‌కు సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పుష్పగుచ్ఛాలిచ్చి అభినందనలు తెలిపారు.

శాంతి వృద్ధాశ్రమంలో అన్నదానం

గుడివాడ, జనవరి 20(ఆంధ్రజ్యోతి): బేతవోలులోని శాంతి వృద్ధాశ్రమంలో సోమవారం శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ బంకురు దుర్గాప్రసాద్, విజయలక్ష్మి దంపతుల కుమార్తె గాయత్రి పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు అన్నదానం, చీరలు పంపిణీ చేశారు. సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు హరికుమార్, సభ్యులు మునీంద్ర, మాకుల సత్యం, హరిబాబు, తాతారావు పాల్గొన్నారు.



విద్యావికాస్ 2010 బ్యాచ్ విద్యార్థులు

అపూర్వ కలయిక

గుడివాడ, జనవరి 20(ఆంధ్రజ్యోతి): విద్యావికాస్ పాఠశాలలో సోమవారం పదో తరగతి 2010 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ కలయిక నిర్వహించారు. పదిహేనేళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. సహ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు ఘనస్వాగతం పలికారు. పాఠశాల డైరెక్టర్లు ముప్పాళ్ల సుబ్బారావు, కె.సాంబశివరావును ఘనంగా సత్కరించారు.

బాల్య వివాహాలతో అనేక అనర్థాలు

నందివాడ, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలు అనేక అనర్థాలు కలుగుతాయని విద్యార్థులకు అంగన్వాడీ టీచర్లు వివరించారు. అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో సోమవారం నందివాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కిషోర వికాస్ కార్యక్రమం నిర్వహించారు. బాలికలతో బాల్య వివాహాలు వద్దు అంటూ ప్రమాణం చేయించారు. ఏఎన్ఎం మాలిక్ ఆషా, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు సీతామహాలక్ష్మి, సుభాషిణి పాల్గొన్నారు.

సమస్యలు కలెక్టర్‌కు వివరించాం

● గౌడ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి

తోట్లవల్లూరు, జనవరి 20(ఆంధ్రజ్యోతి): తోట్లవల్లూరు మండలంలోని పలు సమస్యలను సోమవారం పామర్రు వచ్చిన కలెక్టర్ డీకే బాలాజీకి వినతి పత్రం ద్వారా తెలియజేశామని గౌడ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, టీడీపీ మండల అధ్యక్షుడు వీరపనేని శివరామ్‌ప్రసాద్ స్థానిక విలేకరులకు తెలిపారు. యాకమూరు, బొడ్డపాడు, తోట్లవల్లూరు గ్రామాల్లో నివేశన స్థలాల సమస్యలను పరిష్కరించాలని, అసంపూర్తిగా ఉన్న గరికపర్రు, పాములలంక, నార్త్‌వల్లూరు గ్రామసచివాలయాలను పూర్తిచేయాలని, పాఠశాలల్లో అసంపూర్తిగా ఉన్న తరగతి గదుల నిర్మాణం పూర్తి చేయాలని, పెనమకూరు వద్ద ఏనుగులకోడు డ్రెయిన్‌పై వంతెనను పునర్నిర్మించాలని, శ్మశానవాటికలు లేని గ్రామాల్లో స్థలాలు కేటాయించాలని, తోట్లవల్లూరులో స్త్రీ శక్తి భవనం నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందించామని వారు తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారని తెలిపారు.

పామాయిల్ సాగు.. రైతుకు బాగు

● నూరు శాతం సబ్సిడీపై మొక్కలు
● రైతులు సద్వినియోగం చేసుకోండి
● విరివిగా సాగు చేపట్టండి : కలెక్టర్ డీకే బాలాజీ



కొండవరంలో పామాయిల్ తోటలో అంతర పంటల సాగును పరిశీలిస్తున్న కలెక్టర్ డీకే బాలాజీ, ఎమ్మెల్యే వర్ల

కూచిపూడి, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): 'పామాయిల్ పంటకు భవిష్యత్‌లో మంచి డిమాండ్ ఉంటుంది. ప్రభుత్వం అనేక రకాల రాయితీలు కల్పిస్తోంది. నూరుశాతం సబ్సిడీపై మొక్కలు అందిస్తోంది. మొక్క నాటిన నాటి నుంచి మొదటి నాలుగేళ్ల హెక్టారుకు రూ.10,250 సబ్సిడీ, క్రాప్ మెయింటినెన్స్, ఎరువుల సబ్సిడీని సమకూరుస్తుంది. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకుని విరివిగా పామాయిల్ సాగు చేపట్టాలి.' అని రైతులకు కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. మొవ్వ మండలం కొండవరం గ్రామంలో పామాయిల్ తోపాటు అంతర పంటగా మినుము పైరును సాగు చేసిన రైతు కొసరాజు వెంకట లక్ష్మీదాసు పొలాన్ని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, ఉద్యానవన శాఖ అధికారులతో కలిసి సోమవారం ఆయన పరిశీలించారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు అందించే పామాయిల్ పంటను సాగుచేయాలని వాణిజ్య పంటలు సాగుచేసే రైతులకు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా సూచించారు. జిల్లా ఉద్యాన వన శాఖాధికారి జె.జ్యోతి, మండల అధికారి జె.కీర్తి, ఏడీఏ ఎస్.శ్యామల, ఏవో శివప్రసాద్, సర్పంచ్ కొసరాజు జయలక్ష్మి, తహసీల్దార్ మస్తాన్, ఎండీవో జె.విమాదేవి, ఈవోపీఆర్‌డీ పరమాత్మ, వీఆర్వో తిరుమలరావు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం

మొవ్వ జడ్పీ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాతో కలిసి కలెక్టర్ డీకే బాలాజీ పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అమలవుతుందా.. ఈ రోజు ఎంత మంది భోజనం చేశారని అడిగి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలసి కలెక్టర్ బాలాజీ, ఎమ్మెల్యే కుమార్ రాజా భోజనం చేశారు. సైన్స్, గణితం ల్యాబ్‌లను పరిశీలించారు. హెచ్‌ఎం శ్రీదేవి, ఉపాధ్యాయురాలు మేకా రాణి పాల్గొన్నారు.

3ఎఫ్ ఆయిల్‌పామ్ నర్సరీ సందర్శనం

పమిడిముక్కల: పమిడిముక్కలలో 3ఎఫ్ ఆయిల్ పామ్ నర్సరీని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజాతో కలిసి కలెక్టర్ డీకే బాలాజీ సందర్శించారు. ఆయిల్‌పామ్‌సాగు, రైతులకు కంపెనీ కల్పిస్తున్న సదుపాయాలు, ప్రభుత్వ రాయితీని 3ఎఫ్ ఆయిల్‌పామ్ మేనేజర్ విజయ్‌ప్రసాద్ వివరించారు. ఉద్యాన శాఖ అధికారులు జ్యోతి, విజయలక్ష్మి, సర్పంచ్ ఎం.సునీత పాల్గొన్నారు.



డీటీ బాలాజీకి వినతిపత్రం అందజేస్తున్న టిడ్కో కాలనీ వాసులు

సమాధుల స్థలానికి రక్షణ కల్పించండి

● ఆర్డీవో కార్యాలయ డీటీకి దళితుల వినతి

గుడివాడ, జనవరి 20 (ఆంధ్రజ్యోతి) : నాగవరప్పాడులో చంద్రయ్య కాలువ పక్కనున్న రెండెకరాల సమాధుల స్థలం మూడొంతులు ఆక్రమణకు గురైందని, దీంతో చనిపోయిన దళితులు, క్రైస్తవులకు సమాధుల స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని దళిత నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. సోమవారం ఆర్డీవో కార్యాలయం వద్ద వారు నిరసన తెలిపారు. దళిత, క్రైస్తవుల సమాధుల వద్ద ఉన్న కొద్దిపాటి ఖాళీని కొందరు గడ్డివాముల పేరుతో ఆక్రమించుకుంటున్నారన్నారు. గతంలో మున్సిపల్, రెవెన్యూ అధికారులకు అనేక పర్యాయాలు ఫిర్యాదు చేశామన్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నూతనంగా స్థలాన్ని సమకూర్చి, చుట్టూ ప్రహరీ నిర్మించి రక్షణ కల్పించాలని కోరారు. అనంతరం ఆర్డీవో కార్యాలయపు డిప్యూటీ తహసీల్దార్ బాలాజీకి వినతిపత్రం అందజేశారు. నాయకులు సింగవరపు జోసఫ్, దారుం కరుణాకర్, రావూరి చిన్న, ఏసుపాదం, బాలరాజు, రాజమోహనరావు పాల్గొన్నారు.

టిడ్కో కాలనీ అభివృద్ధికి నిధులు ఇవ్వాలి

టిడ్కో కాలనీ లబ్ధిదారులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఎన్నికల సమయంలో ఇచ్చిన రుణమాఫీ హామీని వెంటనే అమలు చేయాలని, కాలనీ అభివృద్ధికి రూ.250 కోట్లు ప్రత్యేక నిధులను విడుదల చేయాలని టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ కార్యదర్శి బసవ అరుణ డిమాండ్ చేశారు. సోమవారం ఆర్డీవో కార్యాలయం వద్ద అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో టిడ్కో లబ్ధిదారులు ధర్నా చేశారు. కాలనీలో ఓవర్‌హెడ్ ట్యాంకు నుంచి రోజూ మంచినీరు విడుదల చేయాలని, ప్రతి బ్లాక్ వద్ద బోరు ఏర్పాటు చేయాలని, పాఠశాల, ఆస్పత్రి, సచివాలయం, కల్యాణమండపం, పోలీస్‌స్టేషన్ వంటి మౌలిక వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు. టిడ్కో గృహాలకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు ప్రక్రియను విరమించుకోవాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ బాలాజీకి వినతిపత్రం అందజేశారు.



తోట్లవల్లూరు దళితవాడ వద్ద ఇసుక లారీలను అడ్డుకున్న కార్మికులు

ఇసుక లారీలను అడ్డుకున్న కార్మికులు

తోట్లవల్లూరు, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): తోట్లవల్లూరు దళితవాడ సెంటర్లో సోమవారం మధ్యాహ్నం ఇసుక లారీలను స్థానిక కార్మికులు అడ్డుకున్నారు. నార్తువల్లూరు ప్రభుత్వ క్వారీలో యంత్రాలను ఉపయోగించకుండా కార్మికులకు లోడింగ్ అవకాశం కల్పించాలని పాగోలు రాంబాబు, ఈడ్పుగంటి చంటి తదితర కార్మికులు ఇసుక లోడుతో వస్తున్న లారీలను అడ్డుకున్నారు. దీంతో తహసీల్దార్ కార్యాలయం వరకు ఇసుక లారీలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు వచ్చి కార్మికులతో మాట్లాడారు. పది రోజుల క్రితం ధర్నా చేసినపుడు ఎస్సై అర్జునరాజు, తహసీల్దార్ కుసుమకుమారి, క్వారీ కాంట్రాక్టరు తమ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, ఇంతవరకు పరిష్కారం చూపలేదని, మళ్లీ యంత్రాలతో లోడింగ్ ఎలా చేస్తారని కార్మికులు ప్రశ్నించారు. కార్మికులు అడ్డుకున్న ఇసుక లారీలు రొయ్యూరు, వల్లూరుపాలెం స్టాక్‌యార్డుల నుంచి వస్తున్నాయని, నార్తువల్లూరు క్వారీ నుంచి కాదని లారీ డ్రైవర్లు పోలీసులకు చెప్పారు. దాంతో కార్మికులను అడ్డుతొలగించి లారీలను పంపించేశారు.

పరీక్షలకు సమాయత్తం కండి

● ఇంటర్ విద్యార్థులకు డీఐఈవో సాల్మనరాజు సూచన

పామర్రు, జనవరి 20(ఆంధ్రజ్యోతి): సమయాన్ని వృథా చేయకుండా పరీక్షలకు సమాయత్తం కావాలని ఇంటర్మీడియట్ విద్యార్థులకు డీఐఈవో పి.సాల్మన్‌రాజు సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను సోమవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల విషయ పరిజ్ఞానాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని తిన్నారు. ప్రిన్సిపాల్ ఎస్.అరుణప్రభ, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల విషయ పరిజ్ఞానాన్ని పరిశీలిస్తున్న డీఐఈవో సాల్మన్‌రాజు

ఆర్థిక సాయం అందజేత

గుడ్లవల్లేరు, జనవరి 20(ఆంధ్రజ్యోతి): కూరాడ లాకుదిగువ ప్రాంతంలో పేద లారీ క్లీనర్ శాయన నారాయణస్వామి అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబానికి సోమవారం గుడ్లవల్లేరు కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో రూ.5 వేలు అందించారు. అతని కుమార్తె ఇంజనీరింగ్ పూర్తి అయ్యేవరకూ ఏడాదికి రూ.10 వేల చొప్పున పార్టీ తరపున అందిస్తామని జనసేన గుడ్లవల్లేరు నాయకులు కుటుంబానికి హామీ ఇచ్చారు.

సుబ్బారాయుడిని దర్శించుకున్న డీఎస్పీ విద్యశ్రీ

మోపిదేవి, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): అవనిగడ్డ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించాక టి.విద్యశ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చక బృందం ఆలయ మర్యాదలతో ఆమెకు స్వాగతం పలికారు. నాగపుట్టలో పాలు పోసి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చక బృందం వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికి నూతన వస్త్రాలతో సత్కరించారు. ఆలయ సహాయక ఉద్యోగి బిప్రసాద్ స్వామి చిత్రపటం, ప్రసాదాలు అందించారు. శిక్షణ పూర్తి చేసుకుని అవనిగడ్డ డీఎస్పీగా రావడం, సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకోవటం ఆనందంగా ఉందని డీఎస్పీ తెలిపారు. చల్లపల్లి సీఐ ఈశ్వరరావు, మోపిదేవి ఎస్సై సత్యనారాయణ ఆమె వెంట ఉన్నారు.

బెల్లపు ఊట ధ్వంసం

పెడన, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వై. శ్రీనివాస చౌదరి ఆదేశాల మేరకు సీఐ పి. వెంకటేశ్వరమ్మ సోమవారం తన సిబ్బందితో గూడూరు మండలం సూరదాయిపేట గ్రామంలోని సారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. 300 లీటర్ల బెల్లపు ఊటను గుర్తించి ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో ఎస్ఐ ఎం. రామశేషయ్య, హెడ్ కానిస్టేబుల్ బి. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. గతంలో సారాతో సంబంధం ఉన్న పట్టణంలోని దక్షిణతెలుగుపాలెంకు చెందిన ఆరుగురిని తహసీల్దార్ వద్ద బైండోవర్ చేశారు.

పశువైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

గుడివాడ రూరల్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): గుడివాడ వ్యవసాయ డివిజన్‌లో ఈనెల 31వ తేదీ వరకు పశువైద్య శిబిరాలను ప్రతీ గ్రామంలో నిర్వహిస్తామని, పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ ఏడీఏ లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం బొమ్ములూరులో పశువుల ఆస్పత్రి వద్ద పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. మండల పశువైద్యాధికారి ఉన్నం హనుమంతరావు, వైద్యులు, వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పశువైద్యశిబిరాల పోస్టర్ల ఆవిష్కరణ

గుడ్లవల్లేరు : నియోజకవర్గంలో ఈనెల 20 నుంచి 31వ తేదీవరకూ నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాల వాల్‌పోస్టర్లను వడ్లమన్నాడు పశువైద్యశాలలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం ఆవిష్కరించారు. పాడిరైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన సూచించారు. గుడ్లవల్లేరు పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకుడు డాక్టర్ సిహెచ్.శ్రీనివాస్, సహాయ సంచాలకుడు జగన్నాథరావు, గుడివాడ రూరల్ మండల పశువైద్యులు డాక్టర్ హనుమంతరావు, వడ్లమన్నాడు పశువైద్యురాలు డాక్టర్ శ్రీవీణ పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

నేరాల నియంత్రణకు నిఘా

● ఇనకుదురు సీఐ పరమేశ్వర్

మచిలీపట్నం టౌన్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): ఇనకుదురు పోలీసు స్టేషన్ పరిధిలో ప్రత్యేక నిఘా కోసం కొత్త గా 100 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని సీఐ ఎస్.పరమేశ్వర్ తెలిపారు. సోమవారం సాంకేతిక నిపుణులతో సీసీ కెమెరాల ఏర్పాటుపై ఆయన సమీక్షించారు. ఇనకుదురు స్టేషన్ పరిధిలో ఇప్పటి వరకు 400 సీసీ కెమెరాలు ఉన్నాయన్నారు. వాటిల్లో పనిచేయని వాటిని వ్యాపారులు, మసీదుల మత పెద్దలు, దేవాలయాల ధర్మకర్తలు మరమ్మతులు చేయించాలని సీఐ సూచించారు. ఇనకుదురు పోలీసుస్టేసన్ పరిధిలోని 8 ఎంట్రన్స్‌ల వద్ద ప్రత్యేక సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నిందితులు తప్పించుకుపోయే అవకాశం ఉండదని ఆయన తెలిపారు.

ప్రసన్నలక్ష్మి, త్రివేణికి సావిత్రీబాయి పూలే పురస్కారం

పెడన, జనవరి 20(ఆంధ్రజ్యోతి): ఇరవై మూడేళ్లుగా విద్యారంగం అభివృద్ధికి విశేషకృషి చేసినందుకు కళాంజలి హైస్కూల్ ఉపాధ్యాయినులు కోలవెన్ను ప్రసన్నలక్ష్మి, ఆశపు త్రివేణిలకు సావిత్రిబాయి పూలే జాతీయ పురస్కారాన్ని సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ అందజేసింది. ఆదివారం గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు నుంచి పురస్కారం అందుకున్నారు. ప్రసన్నలక్ష్మి, త్రివేణిని ప్రిన్సిపాల్ కె.దిలీప్‌కుమార్ అభినందించారు.


ప్రసన్నలక్ష్మి, త్రివేణి


గురిజేపల్లిలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

సీసీ రోడ్లు, ప్రభుత్వ భవనాలు ప్రారంభం

గూడూరు, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు రోడ్లు, భవనాలను సోమవారం ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ప్రారంభించారు. గురిజేపల్లి, కంకటావ గ్రామాల్లో సీసీ రోడ్లు, రామరాజుపాలెం గ్రామంలో అంగన్వాడీ, హెల్త్‌కేర్ సెంటర్, ఆకుమర్రులో హెల్త్‌కేర్ సెంటర్ భవనాలను ఆయన ప్రారంభించారు. మల్లవోలు, పర్ణశాల గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించారు. టీడీపీ మండల అధ్యక్షుడు పోతన స్వామి, జనసేన మండల అధ్యక్షుడు దాసరి ఉమాసాయి రామ్, బీజేపీ మండల అధ్యక్షుడు కోలపల్లి రజని, కూటమి నాయకులు గోపీ నాగబాబు, కాసగాని శ్రీను, ఎన్ఏ బేగ్, తలుపుల కృష్ణ, కంకటావ సర్పంచ్ మోహనరావు, రామరాజుపాలెం సర్పంచ్ రాజులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పర్యటనలో అపశ్రుతి

ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పర్యటనలో సోమవారం అపశ్రుతి చోటు చేసుకుంది. ఆకుమర్రులో వెల్‌నెస్ సెంటర్ ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతూ పార్టీ శ్రేణులు టపాసులు కాల్చాయి. దీంతో అగ్గిరవ్వలు రోడ్డుపక్కనున్న గడ్డివామిపై పడ్డాయి. అగ్నిప్రమాదం సంభవించింది. మచిలీపట్నం నుంచి ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపు చేశారు.

పశువైద్య శిబిరాలు సద్వినియోగపర్చుకోండి

● పాడిరైతులకు పశుసంవర్ధక శాఖ డీడీ నాగభూషణం సూచన

మోపిదేవి, జనవరి 20(ఆంధ్రజ్యోతి): పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ డీడీ నాగభూషణం సూచించారు. సోమవారం కె.కొత్తపాలెంలో లేగ దూడల అందాల పోటీలు, పశువైద్య శిబిరం నిర్వహించారు. లేగ దూడల అందాల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. పాల్గొన్న ప్రతీ దూడ రైతుకు కన్సొలేషన్ బహుమతులు అందించారు. 150 పశువులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. రైతులకు పశుపోషణ వల్ల కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ కొక్కిలిగడ్డ మాధవి, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, పూషడపు రత్నగోపాల్, మత్తి వంశీ, మండల పశువైద్యాధికారి డాక్టర్ నందకిషోర్ పాల్గొన్నారు.


లేగ దూడల రైతులకు బహుమతులు అందిస్తున్న పశుసంవర్ధక శాఖ డీడీ నాగభూషణం, చందన రంగారావు

జింజేరు, కోటవానిపాలెంలో పశువైద్యశిబిరాలు

పెడన రూరల్: వ్యాధుల నియంత్రణ ద్వారా పశువుల ఆరోగ్య పరిరక్షణకు, ఉత్పాదకత పెంపుదల కోసం ఉచిత పశు వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. జింజేరు, కోటవానిపాలెంలో ఉచిత పశు వైద్య శిబిరాలను ఆయన ప్రారంభించారు. జడ్పీటీసీ సభ్యుడు అర్జా నగేశ్, పశుసంవర్ధక శాఖ ఏడీ కె.బాబూరావు, సర్పంచ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

పింఛన్ల తనిఖీ

మోపిదేవి, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మంజూరైన పింఛన్లను ప్రత్యేక వైద్య బృందాలు తనిఖీ చేశాయి. సోమవారం విజయవాడ, గుంటూరు నుంచి వచ్చిన ప్రత్యేక వైద్య బృందాలు మండలంలోని గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారుల తనిఖీ నిర్వహించాయి. కె.కొత్తపాలెం, పెదప్రోలు, రావివారిపాలెం, నాగాయితిప్ప, మోపిదేవి లంక గ్రామాల్లో పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి ప్రభుత్వం సామాజికభద్రతా భరోసాలో భాగంగా రూ.15 వేలు పింఛన్ అందిస్తోంది. వీరిలో కొందరు బోగస్ సర్టిఫికెట్ల ద్వారా పింఛన్లు పొందుతున్నారన్న ఆరోపణలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో ప్రభుత్వ ఆదేశాలతో వైద్యులు ఇంటింటికి వెళ్లి పింఛన్లు పొందుతున్న లబ్ధిదారులను పరీక్షించి, వైద్య నివేదికలు, సదరన్ సర్టిఫికెట్లు పరిశీలించారు. నివేదికలు ప్రభుత్వానికి అందజేస్తామని వైద్యుల బృందం తెలియజేసింది.


కె.కొత్తపాలెంలో పింఛన్ లబ్ధిదారులతో మాట్లాడుతున్న వైద్యుల బృందం


మాట్లాడుతున్న కేవీకే సమన్వయకర్త సుధారాణి

జీవ నియంత్రణ పద్ధతులతో చీడపీడల నివారణ

ఘంటసాల, జనవరి 20(ఆంధ్రజ్యోతి): సమగ్ర యాజమాన్య పద్ధతుల్లో భాగంగా జీవ నియంత్రణ పద్ధతులను రైతులు అవలంబించడం ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఉత్పత్తులను సాధించవచ్చునని కేవీకే సమన్వయకర్త డాక్టర్ డి.సుధారాణి సూచించారు. జీవ నియంత్రణ పద్ధతులతో చీడపీడల నియంత్రణపై సోమవారం కృషి విజ్ఞాన కేంద్రంలో ఆరు రోజుల నైపుణ్య శిక్షణ తరగతులను ఆమె ప్రారంభించారు. జిల్లాలోని గ్రామీణ యువత కోసం ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సర్పంచ్ బి.వెంకటేశ్వరమ్మ, జిల్లా వనరుల కేంద్రం డీడీఏ జ్యోతిరమణి, శ్రీనివాస్, పద్మజ, శాస్త్రవేత్తలు డాక్టర్ రేవతి, లహరి, మంజువాణి, యశ్వంత్, వెంకటలక్ష్మి, నవీన్, కృష్ణవేణి పాల్గొన్నారు.

డీసీ చైర్మన్ బండ్రెడ్డికి సత్కారం

నాగాయలంక, జనవరి 20(ఆంధ్రజ్యోతి): డీసీ చైర్మన్‌గా ఎన్నికైన బండ్రెడ్డి నాగమల్లికార్జునరావును సోమవారం ఆర్యవైశ్య కల్యాణ మండపంలో మండల ఫెర్టిలైజర్ల డీలర్ల సంఘం సత్కరించింది. ఆయనతో పాటు భావదేవరపల్లి నీటి సంఘం అధ్యక్షుడు బండ్రెడ్డి నీలాంబరరావు, పర్రచివర నీటి సంఘం అధ్యక్షుడు కారంకి కృష్ణను సత్కరించారు. టీడీపీ మండల అధ్యక్షుడు మెండు లక్ష్మణరావు, ఉప్పల శ్రీరామ్ భూపాల్, మండలి ఉదయభాస్కర్, చిట్టా శివనాగేశ్వరరావు పాల్గొన్నారు.


బండ్రెడ్డి నాగమల్లికార్జునరావును సత్కరిస్తున్న ఫెర్టిలైజర్ డీలర్లు


ఈడేపల్లి ప్రధాన డ్రెయిన్‌లో కదలని మురుగు, ఆక్రమించి డ్రెయిన్‌పై ఏర్పాటు చేసిన బడ్డీలు

ఈడేపల్లి ప్రధాన డ్రెయిన్‌లో కదలని మురుగు

● ఆక్రమణల కారణంగా పూడికతీతకు ఆటంకం
● డ్రెయిన్‌లో పేరుకుపోయిన చెత్తాచెదారం
● దోమల విజృంభణ..ఆక్రమణలు తొలగించి, పూడికతీయాలని కోరుతున్న స్థానికులు

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం టౌన్): ఈడేపల్లిలోని ప్రధాన డ్రెయిన్ చెత్తాచెదారంతో నిండిపోయింది. మురుగు పారడం లేదు. రోడ్డు మార్జిన్, డ్రెయిన్‌కు మధ్య ఆక్రమణలు ఉండడంతో యంత్రంతో డ్రెయిన్‌లో మునిసిపల్ కార్మికులు పూడిక తీయలేకపోతున్నారు. దీంతో మురుగు ముందుకు కదలడం లేదు. దోమలు పెరిగి ఇబ్బంది పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు. జిల్లా కోర్టుకు వెళ్లే దారిలో ఈ డ్రెయిన్ ఉంది. డ్రెయిన్ సమీపంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి నివాసం, మహిళా బీఈడీ కళాశాల, పాఠశాలలు, ఆస్పత్రులు, కల్యాణ మంటపాలు ఉన్నాయి. ఇంతటి ప్రాధాన్యం ఉన్న ఈ డ్రెయిన్ పూడికతీత పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

దోమల బారినుంచి కాపాడండి



డ్రెయిన్ పూడిక తీయాలని చాలాకాలంగా పాలకులను, మునిసిపల్ అధికారులను కోరుతున్నాం. పట్టించుకోవడం లేదు. అధికారులు సమస్య పరిష్కరించాలి. ప్రజలను దోమల బారి నుంచి కాపాడాలి.

- గోవిందరాజు వెంకట లక్ష్మీనరసింహారావు, న్యాయవాది

సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా

● ఇనకుదురు సీఐ పరమేశ్వర్

మచిలీపట్నం టౌన్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): ఇనకుదురు పోలీసు స్టేషన్ పరిధిలో ప్రత్యేక నిఘా కోసం కొత్తగా 100 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని సీఐ ఎస్.పరమేశ్వర్ తెలిపారు. సోమవారం సాంకేతిక నిపుణులతో సీసీ కెమెరాల ఏర్పాటుపై ఆయన సమీక్షించారు. ఇనకుదురు స్టేషన్ పరిధిలో ఇప్పటి వరకు 400 సీసీ కెమెరాలు ఉన్నాయన్నారు. వాటిల్లో పనిచేయని వాటిని వ్యాపారులు, మసీదుల మత పెద్దలు, దేవాలయాల ధర్మకర్తలు మరమ్మతులు చేయించాలని సీఐ సూచించారు. ఇనకుదురు పోలీసుస్టేషన్ పరిధిలోని 8 ఎంట్రన్స్‌ల వద్ద ప్రత్యేక సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పాఠశాలలు, పబ్లిక్ ప్లేసులు, రహదారుల ముంగిట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి స్టేషన్‌కు అనుసంధానం చేస్తామని ఆయన తెలిపారు. ఎక్కడ ఏ నేరం జరిగినా నిందితులు తప్పించుకుపోయే అవకాశం ఉండదని ఆయన తెలిపారు.

డీఎస్పీల బాధ్యతల స్వీకరణ

● బందరుకు చప్పిడి రాజా, అవనిగడ్డకు విద్యశ్రీ

మచిలీపట్నం టౌన్/అవనిగడ్డ, జనవరి 20 (ఆంధ్రజ్యోతి) : బందరు డీఎస్పీగా చప్పిడి రాజా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా రాజాను బందరు సబ్ డివిజన్‌కు నియమించారు. బాధ్యతలు స్వీకరించిన చప్పిడి రాజా ఎస్పీ ఆర్.గంగాధరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. రాజాకు మచిలీపట్నం సబ్ డివిజన్‌లోని సీఐలు, ఎస్ఐలు స్వాగతం పలికారు.

● అవనిగడ్డ డీఎస్పీగా తాళ్లూరి విద్యశ్రీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గ్రూప్ -1 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యశ్రీకి ఇది తొలి పోస్టింగ్. ఇంతకు ముందుకు అవనిగడ్డ డీఎస్పీగా పనిచేస్తున్న మురళీధర్ విజయవాడకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో విద్యశ్రీని నియమించారు. బాధ్యతలు స్వీకరించిన విద్యశ్రీకి సీఐలు యువకుమార్, ఈశ్వరరావు, సబ్‌డివిజన్ ఎస్సైలు స్వాగతం పలికారు.


బందరు డీఎస్పీ చప్పిడి రాజా | అవనిగడ్డ డీఎస్పీ విద్యశ్రీ

సుబ్బారాయుడిని దర్శించుకున్న డీఎస్పీ విద్యశ్రీ

మోపిదేవి, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): అవనిగడ్డ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించాక టి.విద్యశ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చక బృందం ఆలయ మర్యాదలతో ఆమెకు స్వాగతం పలికారు. నాగపుట్టలో పాలు పోసి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చక బృందం వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికి నూతన వస్త్రాలతో సత్కరించారు. ఆలయ సహాయక ఉద్యోగి బి.ప్రసాద్ స్వామి చిత్రపటం, ప్రసాదాలు అందించారు. శిక్షణ పూర్తి చేసుకుని అవనిగడ్డ డీఎస్పీగా రావడం, సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకోవటం ఆనందంగా ఉందని డీఎస్పీ తెలిపారు. చల్లపల్లి సీఐ ఈశ్వరరావు, మోపిదేవి ఎస్సై సత్యనారాయణ ఆమె వెంట ఉన్నారు.

మచిలీపట్నం - కోడూరు బస్సు పునరుద్ధరణ

కోడూరు, జనవరి 20(ఆంధ్రజ్యోతి): మచిలీపట్నం నుంచి చిన్నాపురం, ఉల్లిపాలెం మీదుగా కోడూరుకు ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించారు. ఈనెల 5వ తేదీ నుంచి కొన్ని అనివార్య కారణాల వల్ల బస్సు నిలిపివేశామని, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు ఆదేశాలతో పునఃప్రారంభించామని మచిలీపట్నం ఆర్టీసీ కార్యాలయ అధికారులు తెలిపారు. సోమవారం కోడూరు బస్టాండ్‌కు బస్సు వచ్చింది. కూటమి నాయకులు బస్సు వద్దకు వచ్చి పరిశీలించారు. గతంలో మాదిరిగానే ఉదయం, సాయంత్రం బస్సు వస్తుందని ప్రయాణికులు గమనించాలని కూటమి నాయకులు తెలిపారు.

పేర్ని నానీ..కుళ్లు రాజకీయాలు మానుకో

● మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ హితవు

మచిలీపట్నం టౌన్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): చిరు వ్యాపారుల పేరుతో చిల్లర రాజకీయాలు చేసేందుకు మాజీ మంత్రి పేర్ని నాని యోచించడం దురదృష్టకరమని, ఆయన కుళ్లు రాజకీయాలు మానుకోవాలని మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ హితవు పలికారు. టీడీపీ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆశీల పేరుతో చిరు వ్యాపారులను వేధించిన ఘనత వైసీపీ నాయకులదేనన్నారు. పేదల బియ్యం బొక్కినవాడు పేదల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అధికారం పోయేసరికి అడ్డగోలు రాజకీయ కుట్రలు తెరలేపుతున్నారన్నారు. బందరు అభివృద్ధి కోసం పరితపిస్తున్న మంత్రి కొల్లు రవీంద్రపై కుట్రలు పన్నుతున్నారన్నారు. పేర్ని నాని మనుషులు తల్లకిందులుగా తపస్సు చేసినా ప్రజలు వారిని నమ్మరని టీడీపీ నగర కార్యదర్శి పిప్పళ్ల కాంతారావు అన్నారు. చిరువ్యాపారులకు అండగా నిలుస్తూ రుణాలిచ్చేందుకు మంత్రి యోచిస్తున్నారన్నారు. చిలకలపూడి సెంటర్‌లో దశాబ్దాలుగా నివసిస్తున్న వారి ఇళ్లు కూల్చినపుడు ఎందుకు నోరు విప్పలేదన్నారు. ఆలీబాబా అరడజను దొంగల బ్యాచ్‌గా వైసీపీ నాయకులు తయారయ్యారని టీడీపీ నాయకుడు ఐ.దిలీప్ అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నగర అధ్యక్షుడు ఎండీ ఇలియాస్ పాషా, కార్పొరేటర్ మరకాని సమతాకీర్తి, దింటకుర్తి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరి

మచిలీపట్నం టౌన్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని ట్రాఫిక్ సీఐ ఏవీ శివకుమార్ స్పష్టంచేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సోమవారం మూడు స్తంభాల సెంటర్‌లో పోలీసులు హెల్మెట్ డ్రైవ్ నిర్వహించారు. బస్టాండ్, కోనేరు, రేవతీ సెంటర్లలో ట్రాఫిక్ వలంటీర్ల సాయంతో హెల్మెట్ వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించాల్సిన నిబంధనలను ఏఎంవీ ఇన్‌స్పెక్టర్ లోకానందం వివరించారు.


ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ ఏవీ శివకుమార్

రీ సర్వేకు సహకరించండి

● వేములపల్లి గ్రామసభలో రైతులతో ఆర్డీవో స్వాతి

ఘంటసాల, జనవరి 20(ఆంధ్రజ్యోతి): రీ సర్వేకు రైతులు సహకరించాలని ఆర్డీవో స్వాతి కోరారు. వేములపల్లి గ్రామంలో సోమవారం రీ సర్వేపై నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. రీ సర్వే సమయంలో రైతులే వచ్చి తమ డాక్యుమెంట్లను చూపి, సరిహద్దులను అధికారులకు తెలియజేయాలన్నారు. తమ భూముల సమస్యలు ఏమైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సర్వే చేసే విధానంపై రైతులకు వివరించారు. తొలుత గ్రామం లో రైతులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ విజయప్రసాద్, రీ సర్వే డీటీ పి.శ్రీనివాసరావు, ఆర్ఐ శ్రీనివాస్, సర్వేయర్ వల్లి పుష్ప, వీఆర్వో మనీషా పాల్గొన్నారు.


వేములపల్లిలో గ్రామసభలో మాట్లాడుతున్న ఆర్డీవో స్వాతి



పిట్టల్లంకలో ర్యాలీ నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు

భూ వివాదాల పరిష్కారం కోసమే రీ సర్వే

కోడూరు: భూ వివాదాలను పరిష్కరించటం కోసమే కూటమి ప్రభుత్వం రీ సర్వే చేపట్టిందని తహసీల్దార్ శ్రీనునాయక్ తెలిపారు. సోమవారం పిట్టల్లంక గ్రామంలో రీ సర్వే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించి, పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. రైతులు తమ దస్తావేజులు పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ రెండు ఫొటోలు, ఫోన్ నెంబరు ముందుగా వీఆర్వోకు అందజేయాలని సూచించారు. ప్రభుత్వ రికార్డు ప్రకారం రైతుల డాక్యుమెంట్లను పరిశీలించి సర్వే నిర్వహించి, సరిహద్దులు తేల్చి, రాళ్లు వేసి నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తామని తెలిపారు. రీ సర్వే డీటీ పద్మప్రియ, ఆర్ఐ సుభాషిణి, వీఆర్వో గోపాలకృష్ణ, సర్వేయర్లు, వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

నాగాయలంక నుంచి అమరావతికి బస్సు

అవనిగడ్డ, జనవరి 20(ఆంధ్రజ్యోతి): నాగాయలంక నుంచి రాజధాని అమరావతికి మంగళవారం నుంచి బస్సు సర్వీసును నడుపుతున్నట్లు అవనిగడ్డ డిపో మేనేజర్ కె.హనుమంతరావు తెలిపారు. ఈ సర్వీసు రోజూ ఉదయం 6 గంటలకు నాగాయలంక నుంచి బయలుదేరి అమరావతి చేరుకుంటుందని ఆయన తెలిపారు.

300 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

పెడన, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వై. శ్రీనివాస చౌదరి ఆదేశాల మేరకు సీఐ పి. వెంకటేశ్వరమ్మ సోమవారం తన సిబ్బందితో గూడూరు మండలం సూరదాయిపేట గ్రామంలోని సారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. 300 లీటర్ల బెల్లపు ఊటను గుర్తించి ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో ఎస్ఐ ఎం.రామశేషయ్య, హెడ్ కానిస్టేబుల్ బి. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. గతంలో సారాతో సంబంధం ఉన్న పట్టణంలోని దక్షిణతెలుగుపాలేనికి చెందిన ఆరుగురిని, పెడన మండలం కోటవానిపాలేనికి చెందిన ఒకరిని సోమవారం తహసీల్దార్ వద్ద బైండోవర్ చేశారు. అనంతరం వీరిని షరతులతో కూడిన వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.


బెల్లపు ఊటను ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు

ప్రతిభకు పేదరికం అడ్డుకాదు


పతకాలు, ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో సీఐ పరమేశ్వర్, రిటైర్డు లెక్చరర్ దిట్టకవి వెంకటేశ్వరరావు

మచిలీపట్నం టౌన్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): ప్రతిభకు పేదరికం అడ్డుకాదని, పదో తరగతి విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షలకు సన్నద్ధమై మంచి విజయాన్ని అందుకోవాలని ఇనకుదురు సీఐ ఎస్.పరమేశ్వర్ ఆకాంక్షించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కాలేఖాన్‌పేటలో నిర్వహించిన ప్రతిభ అవార్డుల కార్యక్రమంలో సీఐ పరమేశ్వర్, హిందూ కళాశాల రిటైర్డు లెక్చరర్ దిట్టకవి వెంకటేశ్వరరావు ప్రసంగించారు. కెరీర్‌పై అవగాహన కల్పించారు. 8,9,10 తరగతుల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు మానవత విద్యా కిట్లు, మెడల్స్‌ను బహూకరించారు. కార్యక్రమంలో స్టార్ సంస్థల డైరెక్టర్ అయ్యప్పస్వామి, కాలేఖాన్‌పేట హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, మానవత సంస్థ సభ్యులు భాస్కర్, అశోక్ పాల్గొన్నారు.

శివరామకృష్ణ క్షేత్రానికి రూ.లక్ష విరాళం

కోడూరు, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): కోడూరులో పునర్నిర్మిస్తున్న శివరామకృష్ణ క్షేత్రానికి గ్రామానికి చెందిన నంబూరి సత్య నాగ వెంకటమురళీకృష్ణ కుటుంబసభ్యులు రూ.1,01,116 విరాళాన్ని అందించారు. సోమవారం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు మురళీకృష్ణ విరాళాన్ని అందించారు. కమిటీ సభ్యులు అన్నం వెంకట సుబ్బారావు, బడే బావన్నారాయణ, జూపూడి సుభాష్ చంద్ర బోస్, అన్నం శివరామకృష్ణ పాల్గొన్నారు.


విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేస్తున్న దాతలు